నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
1
శుక్రవారం | డిసెంబర్ 08, 2023 | www.navatelangana.com

నూతన ప్రభుత్వానికి ఉద్యోగుల సహకారం ఉంటుంది

- తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాబర్ట్ బ్రుస్



నవతెలంగాణ -సుల్తాన్ బజార్
తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రిగా గురు వారం ప్రమాణ స్వీకారం చేసిన సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు తెలియజేస్తున్నామని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాబర్ట్ బ్రూస్, రాష్ట్ర కార్యదర్శి జె. అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాబర్ట్ బ్రూస్ మాట్లాడుతూ వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా పరిష్కరిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు .ప్రభుత్వానికి యూనియన్ల సహకారం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే రాజాసింగ్‌కు సన్మానం



నవతెలంగాణ -సుల్తాన్ బజార్
గోషామహల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను శాలువాతో సన్మానించిన చుడి బజార్ అరుంధతి సేవ మండలి చూడి బజార్ అధ్యక్షులు మిద్య కిషన్, ప్రధా న కార్యదర్శి మ్యాతరి ధర్మేందర్ , ఉపాధ్య క్షులు డి వెంకటేష్, ఎం.చంద్రమోహన్, కోశాధికారి కే. దేవేందర్ సంజయ్ డి. నాగేశ్వరరావు పి.వెంకటేష్ కుమార్ డి.యాదయ్య నవయువక సంఘం అధ్యక్షులు నవీన్ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే

'కాంగ్రెస్‌పై రాజకీయ ప్రజా యుద్ధం తప్పదు'

దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్



నవతెలంగాణ-హిమాయత్ నగర్
అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వంపై రాజకీయ ప్రజా యుద్ధం తప్పదని దళిత బహుజన పార్టీ (డీబీపీ) జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ హెచ్చ రించారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ కేసీఆర్ సర్కార్ అనుసరించిన నియంతృత్వ పాలనపై తెలంగాణ ప్రజలు విసుగు చెంది తిరుగుబాటు చేశారని, అందుకు ప్రత్యా మ్నాయంగా కాంగ్రెస్‌ను ఆదరించారని తెలి పారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. ప్రస్తుతం తెలంగాణలో దొరల పాలన పోయిన పటేల్ రెడ్డి రాజ్యం వచ్చిందన్నారు. దళిత బహుజన రాజ్యాంగ హక్కులకు భంగం వాటిల్లితే దళితుల తిరుగుబాటు తప్పదన్నారు. కాంగ్రెస్ పాలనలో టీఎస్పీఎస్సీ పాలక మండలిని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలనలో దారి మళ్ళిన ఎస్సీ, ఎస్టీ డెవలప్ మెంట్ ఫండ్ నిధులు రూ.3 లక్షల కోట్ల నిధులను తిరిగి రాబట్టాలని కోరారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న వేల ఎకరాల ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ కార్పొరేట్ దోపిడీ వర్గం నుండి కాపాడాలని సీఎం రేవంత్ రెడ్డిని ఆయన కోరారు. దళితులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, నూతన రాష్ట్ర హెూం శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు.ఈ సమా వేశంలో పార్టీ తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్ దాసరి భాస్కర్, ప్రధాన కార్యదర్శి బీరం సతీష్ కుమార్, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు బండారి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీస్టేడియం వద్ద సందడి వాతావరణం

సీఎం ప్రమాణ స్వీకారోత్సవానికి భారీగా తరలివచ్చిన ప్రజలు, నాయకులు, అభిమానులు



నవతెలంగాణ-సిటీబ్యూరో
రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణం స్వీకారోత్సవం ఘనంగా కొనసాగింది. గురువారం ఎల్బీస్టేడియంలో ప్రమాణ స్వీకారోత్సవం నేపథ్యంలో పరిసర ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఉదయం నుంచి నగరంతోపాటు ఇతర జిల్లాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. సభకు వచ్చిన కాంగ్రెస్ చీఫ్ ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంకను చూసేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పోటీపడ్డారు. వారి కాన్వాయ్ స్టేడియంలోకి వెళ్తున్న సమయంలో కేరింతలు పెట్టారు. వందలాది మంది ఎల్బీస్టేడియం బయటే ఉండిపోవడంతో ఎల్బీస్టేడియం పరిసం ప్రాంతాలు జనసంద్రంగా మారాయి. స్టేడియం చుట్టూ ఏర్పాటు చేసిన బిగ్ స్క్రీల్‌ల్లోనే కార్యక్రమాన్ని తిలకించారు. రేవంత్‌రెడ్డి సీఎంగా ప్రమాణం చేసే సమయంలో బయట ఏర్పాటు చేసిన బిగ్ స్క్రీల్‌లో చూస్తూ అభిమానులు కేరింతలు పెట్టారు. పలువురు సంతోషంతో గంతులేశారు.

స్టేడియం పరిసర ప్రాంతాలల్లో కిక్కిరిసిపోయిన వాహనాలు

ఎల్బీస్టేడియంతో ఏర్పాటు చేసిన కార్యక్రమం నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట భద్రత, బందోబస్తును ఏర్పాటు చేశారు. స్టేడియం చుట్టూ బ్యారికేడ్లను ఏర్పాటు చేశారు. బషీర్‌బాగ్, నాంపల్లి, అబిడ్స్, ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్, లిబర్టీ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. అయితే ప్రమాణస్వీకారోత్సవానికి కార్లు, బస్సులు, ద్విచక్రవాహనాలపై కాంగ్రెస్ అభిమానులు, నాయకులు, ప్రముఖులు భారీ ఎత్తున తరలిరావడంతో ట్యాంక్‌బండ్, లిబర్టీ, నాంపల్లి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. కింగ్‌కోఠి వెళ్లేదారిలో పలువురు వాహనదారులు రోడ్డుకు ఇరువైపుల వాహనాలను నిలపడంతో సభకువచ్చేవారికి ఇబ్బందులు తప్పలేదు. కిక్కిరిసిపోయిన వాహనాలతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. వెంటనే అప్రమత్తమైన ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు తీవ్రంగా కృషి చేయాల్సి వచ్చింది.

నగరవ్యాప్తంగా కాంగ్రెస్ జెండాలే

రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత రెడ్డి ప్రమాణం స్వీకారోత్సవం నేపథ్యంలో నగరవ్యాప్తంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జెండాలు ఆకర్షంగా నిలిచాయి. కొందరు కాంగ్రెస్ శ్రేణులు జెండాను ఊపుతూ స్టేడియానికి చేరుకున్నారు. కాంగ్రెస్ కండువాలు వేసుకుని జై... కాంగ్రెస్.. జైజై కాంగ్రెస్... రేవంత్‌రెడ్డి నాయకత్వం వర్థిల్లాలంటూ నినాదాలు చేశారు. ఇదిలా వుండగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్ఎంసీ అధికారులు మొబైల్ టాయిలెట్స్‌ను ఏర్పాటు చేశారు.

మా ఇండ్లను కూల్చి వేస్తే ఆత్మహత్యలకు పూనుకుంటాం



- గత 70 ఏండ్ల నుంచి నివాసం ఉంటున్నాం ఇండ్లను కూల్చివేస్తే ఎక్కడికి వెళ్లాలి
- మా ఇంట్లో జోలికి వస్తే ఖబర్దార్
- గాంధీనగర్.. స్వామి వివేకానంద నగర్ కాలనీవాసుల డిమాండ్

నవతెలంగాణ - ముషీరాబాద్
ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ స్వామి వివేకానంద నగర్ కాలనీవాసులకు తమ ఇండ్లను కూల్చివేస్తే ఆత్మహత్యలకైనా పూనుకుంటామని హెచ్చరించారు. వివేకానంద నగర్‌లో ఇండ్లను కూల్చి వేస్తామని నోటీసులు ఇవ్వడంపై కాలనీవాసులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీనగర్ డివిజన్ స్వామి వివేకానంద నగర్‌లో 70 ఏళ్లుగా నివాసం ఉంటున్న మాపై జీహెచ్ ఎంసీ సర్కిల్ 15టౌన్ ప్లానింగ్ అధికారులు ఇండ్లను ఖాళీ చేయాలని లేదంటే కూల్చివేస్తామనడం ఎంతవరకు సమాజమన్నారు. తమ ఇళ్ళను కూల్చివేస్తే మేము ఎక్కడికి వెళ్లాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాలనీలో ఇండ్ల సమస్య ఇప్పటికే కోర్టులో ఉందని కోర్టులో కేసు ఉండగా కూల్చివేస్తామని పైనుంచి ఆర్డర్స్ అంటూ బెదిరిస్తున్నారు. స్వామి వివేకానంద నగర్ ఇండ్లను కాపాడుకోవడానికి ఎంతవరకైనా తెగిస్తామన్నారు ప్రాణాలను సైతం పణంగా పెడతామని హెచ్చరించారు. మా ఇంట్లో జోలికొస్తే తీవ్ర పరిణామం ఎదురుకోక తప్పదన్నారు. 1990లో శతాబ్ది అపార్ట్మెంట్ వారు ఇక్కడ నాలా పక్కన స్థలాన్ని తీసుకొని నాలా స్థలాన్ని కూడా కబ్జా చేసి అపార్ట్మెంట్ నిర్మించుకున్నారని తెలిపారు. దళితులమనే మమ్మల్ని కించపరుస్తూ అగ్రవర్ణ అపార్ట్మెంట్ వాసులు తమపై దౌర్జన్యానికి దిగుతున్నారన్నారు. తమకు విశాలవంతమైన రోడ్ల కోసం పేద వారి ఇండ్లను కూలుస్తారా అని ప్రశ్నించారు. గతంలో కోర్టు కేసు వివాదం జరిగినప్పుడు ఇక్కడ స్థలం ఈ పేద ప్రజలకు చెందుతుందని తెలిపిన కూడా కూల్చివేతలకు సిద్ధం కావడం ఏంటని ప్రశ్నించారు. 23 కుటుంబాలు జీవిస్తున్న ఇక్కడ తమకు రిజిస్ట్రేషన్లు కూడా చేసుకున్నామని అందరం టాక్సులు కూడా కడుతున్నామని తెలిపారు. కోర్టు నుండి స్టే ఆర్డర్ వస్తుందని తెలుసుకొని మమ్ములను ఒత్తిడికి గురిచేస్తున్నారని స్పష్టంచేశారు. గతంలో ప్రభుత్వ అధికారులు కూడా శతాబ్ది అపార్ట్మెంట్ మాటలు విని ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ప్రత్యామ్నాయ మార్గం చూపకుండా హింసించడం తగదని హెచ్చరించారు.ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఆత్మ హత్యేలే శరణమని స్థానిక బస్తీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు

ప్రభుత్వం మారింది తప్ప బీసీలు, బహుజనులు, ఉద్యమకారుల పట్ల వైఖరి మారలేదు

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ

నవతెలంగాణ - ముషీరాబాద్
రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కొత్త ప్రభుత్వం చూస్తే 90 శాతం ఉన్న బీసీలు బహుజనులు ఉద్యమకారుల పట్ల అధికారుల మార్పిడి జరిగింది తప్ప వైఖరి మారలేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ గురువారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. బీసీలకు టికెట్ కేటాయింపులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేసీఆర్ వైఖరిని కొనసాగించారని, బీసీలను ప్రాధాన్యత తక్కువగా ఉన్న బీసీ శాఖ మహిళా శాఖలకు పరిమితం చేశారన్నారు. అధికారం రావుల నుండి రెడ్డిలకు మారింది తప్ప ఈ ప్రభుత్వం ద్వారా బీసీలకు జరగబోయేది ఏమీ లేదని సంకేతం వచ్చిందన్నారు. శాసనసభల్లో రెడ్డిలు 48 మంది పదిమంది మంత్రులు ఉండగా బీసీలు కేవలం ఇద్దరు మంత్రులు ఉన్నారన్నారు. మార్పు అనివార్యమైన ప్రతిసారి అది అందిస్తూ తాము మాత్రం బలవుతున్నామన్నారు. ఈ త్యాగాలకు అంతమయ్యే అంతిమ యుద్ధానికి ఇక ఆలస్యం చేయకుండా తయారు కావాలని బీసీలు బహుజనులు పిలుపనిచ్చారు. ముఖ్యంగా ముఖ్య శాఖలన్నీ రెడ్లకు ఇచ్చి వాళ్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేయించి ఇతర వర్గాల వాళ్లతో పోటీకి కూడా పనికిరాకుండా చేసే ఈ వ్యూహాన్ని చేధించే చర్చ గోస్టికు సిద్ధం కావాలన్నారు.

రౌడీ షీటర్ అరెస్టు



నవతెలంగాణ-ముషీరాబాద్
నగరంలో పలు పోలీస్ స్టేషన్లలో అనేక కేసులలో నిందితుడిగా ఉన్న రౌడీ షీటర్ ముందగల్ల సంతోష్ (40)ను చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేశారు. గాంధీనగర్ న్యూబోయిగూడ జీకే కాలనీకి చెందిన సంతోష్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనిపై హత్య, అత్యాచారం, దోపిడీ తదితర కేసులలో 5 నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ ఉండగా, పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్న సంతోష్ ను బుధవారం అరెస్టు చేసినట్టు చిక్కడపల్లి సిఐ సీతయ్య తెలిపారు. ఇతని పై చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో 2021/43 సెక్షన్ 364, 302 కేసులు ఉన్నట్టు చెప్పారు. జంట నగరాలతో పాటు వివిధ జిల్లాల పోలీస్ స్టేషన్లలో సుమారు 18 కేసులతో పాటు మూడు సార్లు పీడీయాక్ట్ నమోదైనట్టు సిఐ సీతయ్య తెలిపారు.



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ని ఎర్రవెల్లిలోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసిన అంబర్ పేట నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్ రెడ్డి
నవతెలంగాణ-అంబర్ పేట

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు

స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్



నవతెలంగాణ - ముషీరాబాద్
తెలంగాణ రెండవ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనుముల రేవంత్ రెడ్డికి స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్ హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రజాభవన్‌కు ప్రజలు వాళ్ళ సమస్యలు చెప్పుకోవడానికి ఎక్కువ సంఖ్యలో రావొచ్చు అప్పుడు శాంతి భద్రతల విషయం తలెత్తవచ్చు, వృద్దులు, మహిళలు ఎక్కువ సంఖ్యలో వస్తే ఇబ్బందులు పడే అవకాశం ఉందని. అందుకే ప్రజాభవన్ పేరు మీద ఒక వెబ్ సైట్ ను రూపొందించి రావలసిన వాళ్ళు అందులో పేరు వివరాలు, ఏ సమస్య కోసం వస్తున్నారు, ఎప్పుడు వస్తున్నారు అనే తేదీ నమోదు చేసుకునే అవకాశం కలిపించండని సూచించారు. అప్పుడు ఇబ్బందులు చాల వరకు తగ్గే అవకాశం ఉంటుంది. అత్యవసరం ఉన్నవాళ్లకు మరో విధంగా అవకాశం కలిపించండని, ప్రతి ఈ సేవ కేంద్రం లో వాళ్ళ ఆధార్ కార్డుతో ఉచితంగా నమోదు చేసుకునే అవకాశం కలిపించండని తెలిపారు. రాష్ట్రంలో హైదరా బాద్ నగరంతో పాటు అనేక ముఖ్య పట్టణాలలో రోడ్ల పక్కన దయనీయ స్థితులలో ఎందరో అనాథలు, అభాగ్యు లు, మతి స్థిమితం లేని వాళ్ళు, నిరాశ్రయులు జీవిస్తు న్నారు. ఈ అభాగ్యుల కోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి పోలీస్ డిపార్టుమెంట్, మెడికల్ డిపార్టుమెంట్, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌తో సంయుక్త కార్యరచరణను చేసి అనాథలు, నిరాశ్రయులు లేని తెలంగాణ రాష్ట్రంగా మారేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. రాజకీ యాలకు అతీతంగా ప్రజల అవసరాలు గురించి ప్రజలు ఆనందముగా జీవించేలా ప్రజా పాలన అందించాలని కోరారు.

వైన్స్ షాప్ ఏర్పాటును రద్దు చేయాలని

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా



నవతెలంగాణ-ఉప్పల్
కేటీఆర్ నగర్ వద్ద ఏర్పాటు చేస్తున్న వైన్స్ షాప్‌ను రద్దు చేయాలని శ్రీరామనాపురం టీవీ కాలనీ, చర్చి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సీపీఐ(ఎం) నాయకులతో కలిసి గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ వైన్స్ షాప్ ఏర్పాటు చేస్తున్న ప్రాంతంలోని పలు బస్తీల్లో వేల కుటుంబాలు నివసిస్తు న్నాయని పేర్కొన్నారు. ఆ కుటుంబాల్లోని మహిళలు జీవనోపాధి కోసం పారిశ్రామికవాడలోని ఫ్యాక్టరీల్లో, డీమార్ట్ షాపింగ్ మాల్‌లో పనిచేస్తుంటారని, ఈ వైన్స్ షాప్ ఏర్పాటు చేస్తే మహిళలకు భద్రత కరువవుతుందని వాపోయారు. వెంటనే ఈ వైన్స్ షాపును ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయకుండా మరో చోటుకి తరలించాలని కోరారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే సమస్యను పరిష్కరించాలన్నారు. వైన్స్‌షాప్‌ను తరలించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నేతలు శ్రీనివాసులు, శివన్న, వెంక టేశ్వర్లు, భీష్మాచారి, సత్తిరెడ్డి, సుధాకర్, రాఘవేంద్ర, పద్మ, సాయిలు, యాదమ్మ, పాల్గొన్నారు.

ఘంటసాల గానామృతం మధురం



నవతెలంగాణ-కల్చరల్
మధుర గాయకుడు ఘంటసాల పాడిన ఎన్నెన్నో పాటలు గాయనీ గాయకులు పోటా పోటీ గా ఆలపించి శ్రోతలను పులకితులను చేశాయి. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై గోవింద మల్టీ టాలెంట్ ఆర్ట్స్ రాజ రాజేశ్వరీ మ్యూజి కల్ ఈవెంట్స్ నిర్వహణ లో ఘంటసాల గానామృతం పేరిట ఆయన 102జయంతి సందర్భంగా గోవింద రావు సంగీత సారథ్యంలో వర్ధమాన ప్రవర్ధమన గాయనీ గాయకులు సుమారు ఏభై పాటలు పైగా ఆలపించారు. కార్యక్రమ నిర్వాహకులు శైలజ శ్రీనివాస్,ప్రముఖ గాయకుడు సుందర రావు తదితరులు ప్రముఖ గాయని శశికళ స్వామినీ సత్కరించారు.

కోఠి డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌లో ఐఎన్‌టీయుసీ నాయకుల విజయోత్సవ సభ



నవతెలంగాణ-సుల్తాన్ బజార్
తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ విజయాన్ని కాంక్షిస్తూ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఐఎన్‌టీయుసీ ఆధ్వర్యంలో కోఠి డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయం ముందు గురువారం భారీ ర్యాలీ నిర్వహించి విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బొందుగుల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా అధికా రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల హక్కులను విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జీవో 142 విషయంలో నూతన ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఆ జీవో రద్దు చేయించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుంచి హాజరైన ఉద్యోగులు బాణా సంచా పేల్చి ఒకరు స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యాంసుందర్, రాష్ట్ర నాయకులు పాపయ్య గౌడ్, మేకల నరసింహారెడ్డి సత్య నారాయణ గౌడ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వేణు గోపాల్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మగరాల శ్రీనివాస్, గోవింద్ రెడ్డి విజయభాస్కర్ అనిల్, ప్రసాద్, ఆంజ నేయులు, రాచూరి జ్ఞానేశ్వర్ నటరాజ్, మోహన్ గౌడ్, అంజి, రామారావు రమణ, శివానంద్, రామేశ్వరి, నిర్మల, శోభారాణి నాగమణి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

డీఈవోకు శుభాకాంక్షలు తెలిపిన

పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి వెంకట్రామిరెడ్డి



నవతెలంగాణ-శామీర్‌పేట
మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి 5న జాతీయ విద్యాశాఖ ఇన్నోవేషన్ అవార్డును కేంద్ర విద్యాశాఖమంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ చేతుల మీదుగా అందు కున్న సందర్భంగా పీఆర్టీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు టి.శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రామిడి వెంకట్రామ్‌రెడ్డిలును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మల్కాజిగిరి మండల పీఆర్టీయూ అధ్యక్షులు టి.శ్రీనివాస్ రావు, కాప్రా మండల అధ్యక్షులు మల్లేషం పాల్గొన్నారు.

కోతుల బెడదను అరికట్టాలని జీపీ సెక్రెటరీకి వినతి



నవతెలంగాణ-శామీర్‌పేట
శామీర్‌పేట మండల కేంద్రంలో కోతులు, కుక్కల బెడదను అరికట్టాలని శామీర్‌పేట యువకులు గురువారం పంచాయతీ కార్యదర్శి మౌనికను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో కోతుల బెడద ఎక్కువైందని వాపోయారు. వందల సంఖ్యలో గుంపులుగా సంచరిస్తున్నాయని చిన్న పిల్లలు, వృద్ధులు ఇంటి నుంచి బయటకు రావాలంటే భయపడుతు న్నారని తెలిపారు. కొతులు గతంలో పలువురిని గాయపరిచాయని గుర్తు చేశారు. కోతులు, కుక్కల అరికట్టి తమకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ, పవన్ గౌడ్, ప్రవీణ్, ఇలియాస్, ఆంజనేయులు, కృష్ణ, శ్రీకాంత్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

2

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

శుక్రవారం | డిసెంబర్ 08, 2023 | www.navatelangana.com



ఎల్బీస్టేడియంలో ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి భారీగా హాజరైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు.

ఫూలే ప్రజాభవనంగా పేరు మార్చడం హర్షణీయం

- తెలంగాణ ఫూలే బీసీ సంక్షేమ సంఘం

నవతెలంగాణ-బంజారా హిల్స్

బేగంపేటలోని ప్రగతి భవన్ పేరును ఫూలే ప్రజా భవన్‌గా నామకరణం చేయడం హర్షణీయమని తెలంగాణ ఫూలే బీసీ సంక్షేమ సంఘం ఓ ప్రకటనలో పేర్కొంది. చైతన్యవంతమైన తెలంగాణలో పాలకులు తీసుకునే ప్రజా అనుకూల నిర్ణయాలకు ప్రజల మద్దతు ఎల్లవేళలా ఉంటుందన్నారు.

సమాజంలో అంతరాలు రూపుమాపాలని తీవ్రంగా శ్రమించిన జ్యోతిరావు ఫూలే పేరును పెట్టడం సముచితమన్నారు. పేరుకు తగ్గట్టుగానే ప్రతిరోజు ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి తక్షణ చర్యలకు ఉపక్రమించాలని సంఘం నాయకులు ఐలయ్య, కోటేష్, వెంకన్న, బీరన్న యాదవులు విజ్ఞప్తి చేశారు.



ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద విద్యార్థుల సంబరాలు

నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ ప్రజాపాలనను స్వాగతిస్తూ ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఓయూ ఉద్యమ నాయకుడు, టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యుడు కోట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట కేక్ కట్ చేసి,బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ యూనివర్సిటీ సమస్యలు పరిష్కరిస్తాం అని, విద్యార్థుల,ఉద్యోగుల నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరుస్తాం అన్నారు. కార్యక్రమంలో డా.మాండ్ల రవి,పి. సతీష్,శ్రీకాంత్, నరసింహ, పవన్, సమీర్,వెంకట్ నాయక్, మహేష్, బండి మహేష్, శివ, రషీద్,రఫీ,శ్రీకాంత్,చంద్ర శేఖర్, భారీగా విద్యార్థులు తరలివచ్చారు.



ఓయూలో ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో సంబురాలు

ఎన్ఎస్‌యూఐ ఓయూ అధ్యక్షుడు మేడ శ్రీను ఆధ్వర్యంలో విద్యార్థులు, నిరుద్యోగులు మహా ర్యాలీగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ నుంచి ఎల్బీ స్టేడియం వరకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో విద్యార్థి నిరుద్యోగుల సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రో. గణేష్,పొలిటికల్ సైన్స్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ చంద్రు నాయక్, విద్యార్థి నిరుద్యోగ నాయకుడు క్రాంతి, వంశీ రెడ్డి, ప్రకాష్, పవన్, విజయ్, సమ్మయ్య విద్యార్థులు పాల్గొన్నారు.



గ్యాస్ అక్రమ రీఫిల్లింగ్ స్థావరంపై దాడి

- భారీ ఎత్తున సిలిండర్ల పట్టివేత

నవతెలంగాణ-తుర్కయంజాల్



తుర్కయంజాల్ మున్సిపాలిటీ బ్రాహ్మణ పల్లి దారిలో టీచర్స్ కాలనీలో రహస్యంగా నిర్వహిస్తున్న గ్యాస్ సిలిండర్ల రీ ఫిల్లింగ్ స్థావరం పై దాడి చేసి, వాణిజ్య, గృహ వినియోగ సిలండర్ల నుభారీ ఎత్తున పట్టుకున్నట్టు పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహశీల్దార్ మాచన రఘునందన్ తెలిపారు.బుధవారం మధ్యాహ్నం వనస్థలిపురం పోలీసుల తో కలసి సంయుక్తంగా జరిపిన దాడిలో 300 వరకు సిలిండర్లు పట్టుకున్నట్టు రఘునందన్ వివరించారు. ఇండ్లకు సరఫరా చేయాల్సిన సిలిండర్లను గుట్టుగా దాచి,అక్రమంగా రీ ఫిల్లింగ్ చేసే దందా ను శంకర్,అంజి అనే ఇద్దరు వ్యక్తులు నిర్వహిస్తున్నట్టు విచారణ లో తేలిందన్నారు. సిలిండర్లు దాచిన స్థలంలో ఉన్న ఆధారాలను బట్టి ఈ సిలిండర్లు రెడ్డి గ్యాస్ ఏజన్సీకి చెందినవి గా ప్రాథమికంగా నిర్ధారించామన్నారు. కర్మన్ ఘాట్‌కు చెందిన ఐశ్వర్య గ్యాస్ ఏజెన్సీ లో ఫిరోజ్ అనే వ్యక్తి తమకు సహకరించి అధిక సిలిండర్లు ఇస్తాడని నిందితులు విచారణలో వెల్లడించారని చెప్పారు. మరిన్ని వివరాలు లోతైన దర్యాప్తులో వెల్లడయ్యే అవకాశం ఉందని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ వెల్లడించారు. నిందితుల వద్ద నుంచి రెండు టాటా ఏస్ వాహనాలను, గ్యాస్ రీ ఫిల్లింగ్ రాడ్లను వనస్థలి పురం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



ఉప్పల్ నుంచి యాదాద్రి వరకు పాదయాత్ర

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తాజాగా జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలువాలని ఉప్పల్‌కు చెందిన ఆయన అభిమానులు ఇంద్రపాల శివ, కొండరాజు, వినోద్, నాగరాజు, వారి మిత్ర బృందం ఉప్పల్ నుంచి యాదాద్రి వరకు పాదయాత్ర నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుడుముల ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉప్పల్ నుంచి యాదగిరి గుట్ట వరకు పాదయాత్ర చేసి.. వంద కొబ్బరికాయలు కొట్టి మొక్కు నెరవేర్చుకున్నారు. అనంతరం శ్రీలక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఉప్పల్ ఎమ్మెల్యేగా గెలిచిన బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గ ప్రజలకు మంచి పాలన అందిస్తూ.. భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన అభిమాని ఇంద్రపాల శివ ఆకాంక్షించారు.

డిసెంబర్ 9న బేబీ ఫెర్టీ 9 మీట్

- ఫెర్టీ 9 మెడికల్ డైరెక్టర్, డాక్టర్ సి. జ్యోతి
- వైద్యుల బృందంతో కలిసి లోగో విడుదల



నవతెలంగాణ-బంజారాహిల్స్

సంతాన సాఫల్య చికిత్స ద్వారా పిల్లలను కన్న తల్లిదండ్రులతో ఈ నెల 9వ తేదీన హైదరాబాద్‌లో బేబీ మీట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఫెర్టీ 9 మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సి.జ్యోతి తెలిపారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫెర్టీ 9 వైద్యుల బృందంతో కలిసి లోగో ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సంతానోత్పత్తి, పునరుత్పత్తి ఆరోగ్యానికి అంకితమైన క్లినిక్‌గా, పేరెంట్‌హుడ్ వైపు ప్రయాణం ఆనందదాయకంగా, సవాలుగా ఉంటుందని అర్థం చేసుకున్నామన్నారు. ఫెర్టీ9 గత 10 సంవత్సరాలుగా బహుళ జంటల పేరెంట్‌హుడ్‌లో చురుకుగా ఉందని, ప్రతీ ప్రయాణం ప్రత్యేకమైనదిగా గుర్తించి ఈ నెల 9న జరిగే ఫెర్టీ 9 బేబీ మీట్ వేడుకను ప్రకటించడం తమకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి సినీ నటి స్నేహ హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ వేడుక త్వరలో కాబోయే తల్లిదండ్రులు ఒకచోట చేరడానికి,వారి అనుభవాలను పంచుకోవడానికి సహాయక నెట్‌వర్క్‌ను రూపొందించడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని ఇవ్వాలని లక్ష్యంతో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. సంతానోత్పత్తి కమ్యూనిటీని రక్షించడానికి, ప్రతి క్లినిక్ ల్యాబ్‌ల అత్యంత నాణ్యతను కలిగి ఉండాలన్న సదుద్దేశంతో ఫెర్టీ9 లోని ల్యాబ్‌లలో సిల్లిక్స్ సిస్టమ్‌లను ప్రవేశపెట్టడం ద్వారా ఏపీ, తెలంగాణ ఈ సిస్టమ్ 24/7 ల్యాబ్‌లను పర్యవేక్షించడంలో సహాయపడుతుందన్నారు. ఏదైనా లోపం సంభవించినట్టయితే బందానికి తెలియజేస్తుందని చెప్పారు. ఇది మీ స్తంభింపచేసిన పిండాల భద్రతను నిర్ధారిస్తుందని, చికిత్స విజయవంతమైన రేటును భారీగా మెరుగు పరుస్తుందన్నారు. ఉత్తమ సేవలను అందించడానికి మాత్రమే పరిమితం కాకుండా అనుభవజ్ఞులైన వైద్యులతో ఉచిత సంప్రదింపులను ఉచితంగా అందిస్తామని అలాగే అల్ట్రాసౌండ్ స్కాన్, ఏఎంహెచ్ టెస్ట్, అండాశయ నిల్వకేలక సూచిక మీ సంతానోత్పత్తి సామర్థ్యాన్ని అంచనా వేయడంలో వైద్య పరీక్షలు పురుషుల వంధ్యత్వ కోసం కాంప్లిమెంటరీ వీర్య విశ్లేషణను అందిస్తున్నామని తెలిపారు. ఫెర్టీ9 వద్ద మీ సంతానోత్పత్తి ప్రయాణంలో ప్రతీ అడుగు ప్రాముఖ్యతను గుర్తించి కేవలం వైద్య నైపుణ్యాన్ని అందించడమే కాకుండా ప్రోత్సాహాన్ని పొందగల సహాయక వాతావరణాన్ని కూడా అందించడానికి సిద్ధంగా ఉన్నామని మంచి ఆరోగ్యం, తల్లిదండ్రుల కోసం మీ ప్రయాణంలో ప్రతి మైలురాయిలో తాము మీతో కలిసి ఉంటామనీ వివరించారు.

ప్రగతి భవన్ పేరు మార్చడం శుభపరిణామం

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్



నవతెలంగాణ-ఓయూ

ప్రగతి భవన్‌ను మహత్మ జ్యోతిబాపూలే ప్రజా భవన్ గా పేరు మార్చడం శుభపరిణామమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల యావత్ బీసీల తరఫున ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు తెలిపారు. బీసీలందరు హర్షించదగ్గ విషయమని అన్నారు. రాష్ట్రంలో ఉన్న యావత్ బీసీల అభివద్ధికి వారి సమస్యల పరిష్కారానికి మహాత్మా జ్యోతి భాపూలే ప్రజా భవన్ వేదిక కావాలని లింగంగౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రమాణ స్వీకారానికి అదం సంతోష్ ఆధ్వర్యంలో తరలిన కార్యకర్తలు

నవతెలంగాణ-ఓయూ

ఎల్బీ స్టేడియంలో గురువారం జరిగిన సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం కార్యక్రమనికి కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని 5 డివిజన్‌ల కార్యకర్తలు తరలివెళ్లారు. 6 గ్యారెంటీలు హామీలు అమలు చేయడం కోసం ఆమోద ముద్ర వేయడం హర్షణీయం అన్నారు. అనంతరం సంతోష్ కుమార్ రాష్ట్ర హెూంమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

11 నుంచి 23 వరకు
తెలంగాణ అమెరికా తెలుగు సంఘం సేవా దినోత్సవాలు

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఈ నెల 11 నుంచి 23వ తేదీ వరకు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న జిల్లాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలంగాణ అమెరికా తెలుగు సంఘం అధ్యక్షుడు కంచరకుంట్ల వంశీరెడ్డి తెలిపారు. సేవా కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను ఆయన జూబ్లీహిల్స్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వెల్లడించారు. 11వ తేదీన మాసబ్‌ట్యాంక్ రెడ్‌క్రాస్ ప్రభు త్వ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడంతో పాటు 400 మంది విద్యార్థులకు శానిటరీ నాప్‌కిన్స్ అంద జేస్తారని తెలిపారు. 12న టీ-హబ్‌లో ఎమర్జింగ్ టెక్నా లజీస్, ఎకోసిస్టమ్స్‌పై కార్యక్రమాలు, 13న నల్లగొండ జిల్లా దేవరకొండలో ఆలయ ప్రారంభోత్సవం, 14న భువనగిరిలో డిజిటల్ లైబ్రరీ, 15న సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో వికలాంగులకు ట్రైసైకిళ్ళ పంపిణీ, 16న నెక్లెస్ రోడ్డులో 5కే రన్, 17న వికారాబాద్ జిల్లా పరిగిలో వికలాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ 18,19 తేదీల్లో హన్మకొండలో ఉద్యోగమేళా, 20న యాదాద్రి, సుంకిశాల దేవాలయాల సందర్శనతో పాటు ప్రభుత్వ పాఠశాలల అభివద్ధికి ఆర్థిక చేయూత, 21న బాసరలో విద్యార్థుల కోసం కమ్యూనిటీ హాల్ కోసం శంకుస్థాపన, 22న అచ్చంపేటలో పాఠశాల అభివద్ధి పనులు ప్రారంభోత్సవం, 23న నగరంలోని రవీంద్రభారతిలో గ్రాండ్ ఫినాలే వేడుకలు నిర్వహి స్తామన్నారు. తెలంగాణ నుంచి వచ్చిన ఎంతో మంది తెలుగు వారితో కలిపి తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఏర్పాటు చేశామని ఈ వేదిక ద్వారా ప్రతియేటా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలకు వి. సురేష్‌రెడ్డి కోఆర్డినేటర్‌గా వ్యవహరించనున్నారని ఆయన తెలిపారు.

ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చడం హర్షణీయం



- గాదె ఇన్నయ్య
- ప్రగతి భవన్ వద్ద ముళ్ల కంచెలు తీసేయడంతో మిఠాయిలు పంచుకుని హర్షం వ్యక్తం చేసిన ప్రజలు

నవతెలంగాణ-బంజారా హిల్స్

ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చడం హర్షణీయమనిగాదె ఇన్నయ్య అన్నారు. ఇక నుంచి ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా భవన్ చేయాలంటున్న గాదె ఇన్నయ్యతో పాటు సాధారణ ప్రజలు కోరుతూ మిఠాయిలు పంచుకున్నారు. ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చి ముళ్ల కంచెలు తీసివేయడంతో ఆయన హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముళ్లకంచెలతో ప్రజల గుండెల్లో ముళ్ళు గుచ్చిన కేసీఆర్‌కు ఇదో గుణపాఠమన్నారు. ప్రజల ఓటుతో ఎన్నికైన నాయకుల వద్దకు ప్రజలు రావడానికి అనుమతులు దేనికని, ఈ అడ్డుదారులను తొలగించడం గొప్ప హర్షించదగిన విషయమన్నారు. అసలైన ప్రజాస్వామ్యం ఇప్పుడే మొదలైందని ఈ కంచెలు తొలగించడం వల్ల ప్రగతి భవన్ గడీల పాలనకు గడ్డుకాలం రానే వచ్చిందని చెప్పారు. ఇకనుంచి ప్రజలు స్వేచ్ఛగా ప్రగతి భవన్‌కు వచ్చి వారి సమస్యలను చెప్పుకోవచ్చని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడే వారికి ప్రజల మద్దతు ఎల్లవేళలా ఉంటుందని కొనియాడారు.

పొల్యూషన్ నివారణకు ప్రత్యేక సెమినార్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవ సందర్భంగా సెమినార్ కార్యక్రమానికి డిసెంబర్ 6వ తేదీన షేక్పేటలోని జి నారాయణమ్మ మహిళా ఇంజనీరింగ్ కళాశాల వేదికగా నిలిచింది. ఇందులో భాగంగా బేసిక్ సైన్స్ విభాగంలోని అధ్యాపక బృందం వారు ఒక రోజు సెమినార్ ను"కాలుష్యం వాటి నివారణ చర్యలు" పై నిర్వహించారు (సొల్యూషన్స్ టు పొల్యూషన్).ఇందులో భాగంగా ముఖ్య అతిథిగా తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. నాగేశ్వరరావు పాల్గొని "ఈ వేస్ట్ తీవ్రత వాటి నివారణ చర్యలు" అనే అంశంపై ప్రసంగించారు. దీనికి ప్రత్యేక అతిథిగా గంగాధర్ పాండే, (బాబుల్ ఎన్జీవోస్) జీఎన్ఐటీఎస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె రమేష్ రెడ్డి , కన్వీనర్ డాక్టర్ కె శ్యామలాదేవి , బేసిక్ సైన్స్ డిపార్ట్మెంట్ హెచ్ఓడీ డాక్టర్ టి. చరణ్ సింగ్ ఇతర అధ్యాపక బృందం, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయనను ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్, నియోజకవర్గ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నవతెలంగాణ-బంజారాహిల్స్

పానెలుక్స్ నూతన ఫ్యాక్టరీ ప్రారంభం

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఉడెకొరినా ఇండియా ప్రయివేటు లిమిటెడ్ సంస్థ తమ అనుబంధ సంస్థ అయిన శ్రీ కుసుమహర ఎంటర్ ప్రైజెస్ కలసి హైదరాబాద్‌లో తమ మరో నూతన బ్రాండ్ పానెలుక్స్ ఫ్యాక్టరీని ప్రారంభించారు. ఇంటీరియర్ ఉత్పత్తుల తయారీలో కుసుమహర ఎంటర్ ప్రైజెస్ ఇప్పటికే హైదరాబాద్ మార్కెట్‌లో అగ్రగామిగా నిలిచిందన్నారు. వినియోగదారుల అభిరుచులకనుగుణంగా ఉత్పత్తుల తయారీలో సజనాత్మకతతో మాడ్యులర్ కిచెన్ సొల్యూషన్స్‌లో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చిందని గురువారం ప్రారంభించిన పానెలుక్స్ ఫ్యాక్టరీలో సంప్రదాయ ఉత్పత్తులతో పాటు అందుకు భిన్నంగా అత్యాధునిక టెక్నాలజీని అనుసంధానం చేస్తూ పూర్తి ఆటోమేటెడ్ యంత్రాలతో ఈ పరిశ్రమను రూపకల్పన చేశారు.పానెలుక్స్ సంస్థ ద్వారా కిచెన్, వార్డ్‌రోబ్‌లు, ఆఫీస్ ఫర్నిచర్, ఉత్పత్తుల రూపకల్పనలో నాణ్యత లేని ఎలాంటి ప్లైవుడ్, ఎచ్‌డీఎఫ్, ఎమ్ డీఎఫ్, పార్టికల్ బోర్డులను వినియోగించకుండా కేవలం అత్యాధునిక నాణ్యతను కలిగిన అల్యూమినియం హనీకోమ్ ప్యానెల్‌లను వినియోగిస్తూ ఉత్పత్తులను తయారు చేస్తున్న మొదటి ఫ్యాక్టరీగా పానెలుక్స్ సంస్థ గర్వంగా చెబుతోంది. ఈ ఉత్పత్తుల వినియోగంలో 100 శాతం పర్యావరణ అనుకూలంగా ఉంటాయని తెలిపింది.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అతిథిగా ఫ్రాంక్ షోడె, హఫెల్ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ విశిష్ట అతిథులుగా ఎర్ శ్రీనివాస్,ఐపీఎస్, డైరెక్టర్, తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ, నీలేష్ దవే - ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, హఫెలే సౌత్ ఆసియాలు హాజరయ్యారు.అత్యాధునిక సాంకేతికతతో 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ఫ్యాక్టరి నిర్మాణం చేశారు. ఇది నాణ్యత, ఖచ్చితత్వానికి అచంచలమైన నిబద్ధతను సూచిస్తూ,మెటీరియల్‌ల ఎంపిక దగ్గర నుంచి వినియోగదారులకు ఉత్పత్తుల డెలివరీ వరకు అందించే కార్యకలాపాలల్లో భాగంగా ప్రతీ విభాగంలో తమ పానెలుక్స్ సంస్థ ప్రత్యేకతను చాటుకుంటుందన్నారు.

పానెలుక్స్ సంస్థ అత్యా ధునిక సాంకేతికత సృజనాత్మకతను జోడిస్తూ కొత్త ఆలోచనలతో వినియోదదారుల అభిరుచులు, వారి అవసరాలకు అనుగుణంగా తమ ఉత్పత్తుల తయారీ సర్వీసులను అందిస్తుందన్నారు.



తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఏ .రేవంత్ రెడ్డిని గురువారం సచివాలయంలో హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలే బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. నవతెలంగాణ- సిటీబ్యూరో



సచివాలయంలో రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

గ్యార్వీ వేడుక ఏర్పాట్లను పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ మార్గ్‌లో గల దర్గా వద్ద శనివారం నిర్వహించనున్న గ్యార్వీ వేడుకలను పురస్కరించుకొని జరుగుతున్న ఏర్పాట్లను బీఆర్ఎస్ నాయకులు కొలుకుల జైహింద్, సయ్యద్ రషీద్, స్థానిక మైనారిటీ నాయకులతో కలిసి గురువారం పర్యవేక్షించారు. దర్గా కిరువైపులా జీహెచ్ఎంసీ సిబ్బందితో చదును చేయించారు. ఈ సందర్భంగా జైహింద్ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే గ్యార్వీ వేడుకలను కుల, మతాల కతీతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి టీజీవో సంఘం శుభాకాంక్షలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణం స్వీకారం చేసిన నేపథ్యంలో ఆయనకు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరా బాద్ జిల్లా నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఆ శాఖ కార్యాలయం లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా టీజీవో అసోసి యేషన్ అధ్యక్షులు ఎం.బీ. కృష్ణా యాదవ్, కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ మాట్లాడారు. నూతనం గా ఏర్పాటైన ప్రభుత్వానికి తమ సంఘం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా కష్టపడి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా టీజీవో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు శ్రీనేష్, ఏంజుల రెడ్డి, మంచాల రవీందర్, స్వరూప రాణి పాల్గొన్నారు.

శెట్టిబలిజ కులస్తులను 'బీసీ'లో చేర్చాలి



● శెట్టిబలిజ సంఘం ప్రతినిధులు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శెట్టిబలిజ కులస్తులు బీసీ జాబితాలో ఉండేవారని తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక బీసీ జాబితాలో నుంచి తొలగించారని తమను తిరిగి 'బీసీ' జాబితాలో చేర్చాలని వై. ఎఫ్.సి.ఎ. జంట నగరాల అధ్యక్షులు దంపనబోయిన శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జంట నగరాలలోని శెట్టిబలిజ కులస్తులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. కోల్పోయిన రిజర్వేషన్‌ను తిరిగి కల్పించాలని కోరారు. తమ కులస్తులకు తెలంగాణ రాష్ట్రంలో విద్య, ఉపాధి, ఇతర రంగాలలో సరైన న్యాయం జరగడం లేదని సీఎం కు సంఘ ప్రతినిధులు వివరించారు. స్పందించిన సీఎం.ఎ. రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా పరిశీలించి త్వరలోనే న్యాయం చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

శిరీష ఆధ్వర్యంలో సంబురాలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా, ఆల్విన్ కాలని డివిజన్‌లోని తులసి వనం అపార్ట్ మెంట్ దగ్గర, కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు శిరీష సత్తూర్ అధ్వర్యంలో, టపాకాయలు పేల్చి, స్వీట్లు పంచి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలానగర్ డివిజన్ అభివృద్ధే ప్రధాన లక్ష్యం



● కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్

కాలనీలు, బస్తీల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని బాలానగర్ డివిజన్ వినాయక నగర్‌లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును కార్పొరేటర్ స్థానిక సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి పర్యవేక్షించారు. అదే సమయంలో ఆయన ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఇప్పటికే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో కోట్ల వ్యయంతో సీసీరోడ్లు, భూగర్భ డ్రయినేజీ, మంచినీటి వసతి వంటి వసతులను కల్పించినట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని కాలనీలో ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినందుకుగాను స్థానిక నాయకులు, మహిళలు కృతజ్ఞతలు తెలుపుతూ కార్పొరేటర్‌కు మంగళ హారతులతో ఘనస్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గాంధీకి అభినందనల వెల్లువ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించిన శుభసందర్భంగా, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని వివేకానంద నగర్‌లోని ఆయన నివాసంలో కలిసి శుభాకాక్షలు తెలుపుతూ, శాలువాతో సత్కరించి ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, హైదర్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, అస్లాం, మధు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పలు కాలనీల అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ నా మీద విశ్వాసం ఉంచి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో నన్ను గెలిపించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. శేరిలింగంపల్లి ప్రజానీకానికి ఎల్లవేళల ఋణపడి ఉంటనాని, నన్ను వెన్నంటి నడిపించిన కేసీఆర్‌కి, కేటీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, కార్పొరేటర్లకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, ఉద్యమ కారులకు, కార్యకర్తలకు, కాలనీ అసోసియేషన్ సభ్యులు అందరికీ నా పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపా రు. ఇక నుండి మరింత భాద్యతగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన వెంగల్ రావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా మూడవ సారి ఎన్నికైన సందర్భంగా మాధవరం కృష్ణారావుని కలిసి శాలువాతో సత్కరించి, గొట్టిముక్కల వెంగళ్‌రావు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు, పార్టీ కుటుంబ సభ్యులు గురువారం శంభీపూర్ కార్యాలయంలో కలిశారు.
నవతెలంగాణ-దుండిగల్

హెచ్ఐవి నిర్వహణలో కొత్త చికిత్సతో మంచి ఫలితాలు



నవతెలంగాన-సిటీబ్యూరో

హెచ్ఐవి కేసుల పరముగా 2.4 మిలియన్ల మంది హెచ్ఐవి రోగులతో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా 3వ స్థానంలో ఉంది. 2021లో విడుదలైన నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నివేదిక ప్రకారం, భారతదేశంలో హెచ్ ఐవి వార్షిక సంక్రమణ రేట్లు దాదాపు 62,000గా అంచనా వేశారు. ఎయిడ్స్ సంబంధిత మరణాలు 2021లో 41,000గా అంచనా వేశారు. ఇప్పటికీ హెచ్ఐవిని గుర్తించడం, సత్వర చికిత్స అందించటం ప్రధాన సవాలుగా వుంది. డోలుటెగ్రావిర్‌ను కలిగి ఉన్న కొత్త అధునాతన ఈఎన్ఎస్‌టిఐ-ఆధారిత ఔషదాలు హెచ్ ఐవి చికిత్సలో మంచి ఫలితాలను చూపుతున్నాయని నిపుణులు గట్టిగా నమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో, నగరంలో ప్రఖ్యాత ఇన్ఫెక్షియస్ డిసీజ్ స్పెషలిస్ట్ డాక్టర్ వెంకట్ రమేష్ మాట్లాడుతూ, "డోలుటెగ్రావిర్ అనేది ఇంటిగ్రేస్ స్ట్రాండ్ ట్రాన్స్‌ఫర్ ఇన్హిబిటర్స్ అని పిలువబడే ఔషధాల తరగతికి చెందినది. ఇది హెచ్ఐవి చికిత్స ఔషదాల జాబితాలో ఇటీవల జోడించబడింది. ఐఎన్ఎస్‌టిఐలు హెచ్ఐవి వైరస్ జన్యువును హోస్ట్ జీనోమ్‌లో చేర్చకుండా నిరోధిస్తాయి, తద్వారా శరీరంలో వైరస్ పెరు గుదలను పరిమితం చేస్తుంది. అద్భుతమైన సామర్థ్యం, అరుదైన ఔషధ గుణాలు కలిగిన డోలుటె గ్రావిర్ ఒక ఆకర్షణీయమైన చికిత్స ఎంపికగా నిలిచింది.." అన్నారు.

ప్రస్తుత చికిత్స గురించి నగరంలోని ప్రఖ్యాత ఇన్ఫెక్షియస్ డిసీజ్ స్పెషలిస్ట్ డాక్టర్ విష్ణు రావు మాట్లాడుతూ, "కొత్త చికిత్స అవకాశాలు రోగులకు సౌకర్యవంతమైన రోజువారీ నియమావళితో చికిత్సను కొనసాగించడంలో, మెరుగైన ఫలితాలను సాధించటంలో సహాయపడతాయి. రోగులకు తక్కువ మాత్రల భారం కావటంతో పాటుగా ఖర్చు తగ్గే అవకాశం ఉంది" అని అన్నారు. హెచ్ఐవి అధిక భారంతో, భారతదేశంలో విజయవంతంగా హెచ్ఐవి నియంత్రణను నిర్ధారించడానికి, డోలుటెగ్రావిర్ వంటి కొత్త అధునాతన చికిత్సల లభ్యత గురించి మరింత పరిశోధన తప్పనిసరి అని డాక్టర్ విష్ణు రావు అభిప్రాయపడ్డారు.

సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మంచి రోజులు రాబోతున్నాయి

● రేవంత్‌రెడ్డికి హార్థిక శుభాకాంక్షలు
● తూంకుంట మున్సిపల్ ఒకటో వార్డు కౌన్సిలర్ రాజపుత్ పూజా భరత్‌సింగ్



నవతెలంగాణ-శామీర్‌పేట

సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రానికి మంచిరోజులు వస్తాయని తూంకుంట మున్సిపల్ ఒకటో వార్డు కౌన్సిలర్ రాజపుత్ పూజా భరత్ సింగ్ అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన ఎనుముల రేవంత్‌రెడ్డికి, ఆయన మంత్రి వర్గానికి ఆర్థిక శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరిందని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి సీఎం అయ్యారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజారంజక పాలన అందిస్తారని పేర్కొన్నారు. సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ఆరు గ్యారంటీలపై సంతకం చేయ డం ఆయన నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. వికలాంగురాలు కుమ్మరి రజినీకి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తానని ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగం ఫైల్ మీద సంతకం చేసి నియమకపత్రం అందజేశారని చెప్పారు. అందరూ సహకరిస్తే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు.

ఖర్గే, ఇమ్రాన్ ప్రతాప్ గర్హి లకు స్వాగతం



● కుత్బుల్లాపూర్ మైనారిటీ నాయకులు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రథమ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి గురువారం నగరంలోని ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా ఢిల్లీ నుంచి నగరానికి చేరుకున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,రాజ్యసభ సభ్యులు, ఆల్ ఇండియా మైనారిటీ విభాగం అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతాప్ గర్హి లను కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మైనారిటీ విభాగం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ నిజాముద్దీన్, మహమ్మద్ అజీముద్దీన్‌ల నేతృత్వంలో మైనార్టీ శ్రేణులతో మర్యాదపూర్వకంగా కలిసి వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేతలు మొహమ్మద్ నిజాముద్దీన్, అజీముద్దీన్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీలతోపాటు, అన్ని వర్గాల ప్రజలకు మంచి రోజులు వచ్చాయని ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే పార్టీ కాంగ్రెస్ అని వారు అన్నారు. పార్టీ బలోపేతానికి తాము సైనికుల్లాగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెహమత్, గౌస్, జుబేర్, మక్సూద్ భాయ్, సర్దార్ భాయ్, ముజీబ్ తదితరులు ఉన్నారు.

జనం మెచ్చిన నేత..హ్యాట్రిక్ ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/దుండిగల్

హ్యాట్రిక్ గెలుపుతో రాష్ట్ర చరిత్రలో మును పెన్నడూ లేని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో 85,576 ఓట్ల మెజారిటీని సాధించి రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు గురువారం మూడవరోజు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలు కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, అభిమానులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్దకు భారీగా చేరుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ మీ ప్రేమాభిమానాలు ఎల్లవేళలా ఇలాగే ఉండాలన్నారు.

భార్యాభర్తల మధ్య గొడవ.. భర్త ఆత్మహత్య

నవతెలంగాణ-జవహర్‌నగర్

భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. దమ్మాయిగూ డలోని రాజీరెడ్డినగర్ కాలనీలో పోచంపల్లి పవన్ కల్యాణ్ తన భార్య నిరీషాతో కలిసి నివాసముంటు న్నాడు. వారికి ఏడాది క్రితం వివాహమైంది. భార్య భర్తలు ఇద్దరూ ప్రయివేట్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగించేవారు. ఈ దంపతులిద్దరూ కళ్యాణ్(27) దంపతులు అన్యోన్యంగా ఉండేవారు. గత కొంత కాలంగా ఇద్దరూ చిన్నచిన్న విషయాలకే తరచు గొడవలు పడుతుండేవారు. ఈ నెల 8న పనికి వెళ్లి ఇంటికి వచ్చిన భార్యభర్తలు గదిలో పడుకున్నారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య మాటామాటా పెరిగి గొడవపడ్డారు. దీంతో పవన్ కల్యాణ్ బయటకు వచ్చి మరో గదిలోకి వెళి చున్నీతో సీలింగ్ ఫ్యాను ఉరి వేసుకుని మృతి చెందాడు. కుటుంబ సభ్యులు విషయాన్ని వెంటనే బంధువులకు తెలిపారు. వారు వచ్చి కిటికిలోంచి చూడగా ఫ్యాన్‌కు వేలాడుతూ కన్పించాడు.డోర్‌ను పగులగొట్టి కిందికి దించగా అప్పటికే మరణించాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక సాయం అందించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శుభ, అశుభ కార్యక్రమాలకు డీవీజీ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయమందిస్తు ఆదుకోవడం జరుగుతుందని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. అందులో భాగంగా ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌లో నివాసముంటున్న, నిరుపేద కుటుంబానికి చెందిన అజ్మీరీ బేగం కుమార్తె, మెహర్ భాను (నేహా) వివాహానికి డివిజన్ కార్పొరేటర్, డి.వి.జి ట్రస్ట్ ద్వారా రూ. 5 వెలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షుడు సమ్మిరెడ్డి, భాస్కర్, జాన్, మల్లేష్, గణేష్, నాగరాజు, సాయి తదితరులు ఉన్నారు.

సీఎంగా రేవంత్‌రెడ్డి..కార్యకర్తల సంబురాలు



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేయడంతో కాప్రా డివిజన్‌లో కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పత్తికుమార్, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగశేషు ఆధ్వర్యంలో కాప్రా తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న చౌరస్తాలో టపాసులు కాల్చి స్వీట్లు పంచి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తి కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం పని చేస్తుందన్నారు. గతంలో ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే న్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బట్టల శ్రీనివాస్, శ్రీరాములు, చంద్ర శేఖర్‌రెడ్డి, రాజు, సింగం కిరణ్, జగదీష్, కమలాకర్, శ్రీధర్‌రెడ్డి, నగేష్, షాబుద్దీన్, ఆరీఫ్, లక్ష్మీ, శ్యామ్, సాయి పాల్గొన్నారు.

కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి శుభాకాంక్షలు

● వికలాంగురాలు రజినీకి ఉద్యోగం ఇవ్వడం హర్షణీయం
● వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ



నవతెలంగాణ-కాప్రా

రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన ఎనుముల రేవంత్‌రెడ్డికి వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ అభివందనలు తెలిపింది. ఈ సందర్భంగా పలువురు వికలాంగులు మాట్లాడుతూ..కొత్త ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం గడిచిన పదేండ్లలో వికలాంగుల సంక్షేమాన్ని పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఆసరా పెన్షన్లు మాత్రమే ఇచ్చి విద్య ఉపాధి వంటి మౌలిక అంశాలను వికలాంగులకు దూరం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వికలాంగుల సంక్షేమం కోసం మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలను అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. వికలాంగులకు పెన్షన్ రూ.6వేలు ఇవ్వాలని కోరారు. వికలాంగులపై జరుగుతున్న అవమానాలు, అన్యాయాలు, వివక్షత అరికట్టేందుకు ప్రత్యేక రక్షణా చట్టం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మరుగుజ్జు వికలాంగురాలు అయిన రజినికి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగం ఇవ్వడం అభినందనీయం అన్నారు.

శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో జ్యోతిర్లింగార్చన



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా గురువారం జ్యోతిర్లింగార్చన నిర్వహించారు. ఆలయంలో లక్ష పత్రి పూజలు చేసుకుంటున్న వారి కోసం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ ముద్దాపురం మదన్ గౌడ్ జ్యోతిర్లింగార్చన ఏర్పాటు చేశారు. కార్తిక మాసంలో శివాలయంలో దీపాలు వెలిగిస్తే తాము కోరుకున్న కోరికలన్నీ నెరవేరుతాయని భక్తులు శ్రీ ఉమామహేశ్వర క్షేత్రంలో పోటీ పాడుతూ దీపాలను వెలిగించారు. ఉమామహేశ్వర ఆలయం శివనామ స్మరణతో మార్మోగాయి. భోళా శంకరుడిని దర్శనానికి భక్తులు శివాలయాలకు పోటెత్తారు. తెల్లవారు జాము నుంచే భక్తులు పూజలు, అభిషేకాలు చేస్తూ శివుని కృపకు పాత్రులవుతున్నారు. హర హర మహాదేవ.. శంభో శంకరా భోళ శంకరుడిని కీర్తిస్తూ భక్తులు తరిస్తున్నారు.

ఇరుముడి పూజ కార్యక్రమంలో దొడ్ల వెంకటేష్ గౌడ్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ శబరిమల యాత్రకు బయలుదేరుతున్న సందర్భంగా, స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శంశిగుడలోని అయ్యప్ప దేవాలయంలో, ఇరుముడి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. రామకృష్ణ గౌడ్‌తో పాటు కాశినాథ్ యాదవ్, ప్రదీప్ రెడ్డి, ధాతి రమేష్, పృధ్వి స్వాములు కూడా ఇరుముడి కట్టి శబరిమల యాత్ర చేస్తున్నారు.

డిసెంబర్ 10న 'ఆర్.ఎం.ఎస్' పై అవగాహన పరీక్ష

నవతెలంగాణ-జవహర్‌నగర్

ఆల్ ఇండియా లెవల్ రాష్ట్రీయ మిలటరీ స్కూల్స్ అవగాహన ప్రవేశ పరీక్షను ఈ నెల 10న ఉచితంగా నిర్వహిస్తున్నామని దమ్మాయిగూడ క్రాంతి కీన్ స్కూల్ ప్రిన్సిపాల్ కల్యాణి గురువారం తెలిపారు. 6వ తరగతికి జరిగే ప్రవేశ పరీక్షకు 300 సీట్లకుగాను దేశవ్యాప్తంగా తీవ్ర పోటీ ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాలు బెంగుళూరు, పూణే, చెన్నైలతో సహా ఇతర ప్రాంతాలు ఉన్నాయని, క్రాంతికీన్ అకాడమీ ఫర్ ఆర్.ఎం.ఎస్ సైనిక్ దమ్మాయిగూడ ఆధ్వర్యంలో ఈ నెల 10న మాక్ టెస్టును ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ఉచితంగా నిర్వహించన్నుట్లు తెలిపారు. ఈ మాదిరి పరీక్షలో పాల్గొనే వారు 8121212642కి వాట్సప్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ పరీక్షకు ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని వెల్లడించారు.

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ పార్టీ తరపున ఉప్పల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన బండారి లక్ష్మారెడ్డికి ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, పలు కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు తదిత రులు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం సైనిక్ పూరిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బండారి లక్ష్మారెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తల అభిమానం ఎల్లవేళలా ఇలాగే ఉండాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
శుక్రవారం | డిసెంబర్ 08, 2023 | www.navatelangana.com

ఎల్బీనగర్ మహిళా ఉపాధ్యక్షురాలుగా విజయ రెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలుగా పల్లా విజయరెడ్డిని నియమించారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి గురువారం నియామక పత్రాన్ని ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా విజయ రెడ్డి మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకం ఉంచి, ఇంత పెద్ద బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎల్బీనగర్ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు ఆలేటి రంగేశ్వరి నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

కార్పొరేటర్ లచ్చిరెడ్డి



నవతెలంగాణ - వనస్థలిపురం

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ సాయిబాబా ఆలయం నుంచి దుర్గా సాయి నగర్ రోడ్డు వరకు వేస్తున్న సీసీ రోడ్ పనులను జీహెచ్ఎంసీ ఏఈ రాకేష్‌తో కలిసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో రాజీ పడే సమస్య లేదని, కాంట్రాక్టర్లు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. లేకుంటే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి మూడుపు సందీప్ రెడ్డి, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వైకల్యం విజయానికి అడ్డం కాదు



- సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా

నవతెలంగాణ - చైతన్యపురి

వైకల్యం విజయానికి అడ్డం కాదని రంగారెడ్డి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిరా అన్నారు. రంగారెడ్డి జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా గురువారం సరూర్ నగర్‌లోని డిస్ట్రిక్ట్ డిసేబిలిటీ రీహాబిలిటేషన్ సెంటర్‌లో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ లక్ష్యం గురించి వివరించారు. వైకల్యంతో బాధపడుతున్న వ్యక్తులను ప్రోత్సహించడం, వికలాంగుల హక్కులు, గౌరవం, సంక్షేమం గురించి ప్రజలకు మరింత అవగాహన కల్పించడం అని అన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక తదితర అంశాల ప్రయోజనాలపై అవగాహన పెంచుకోవాలని వికలాంగులకు సూచించారు. తగు మోతాదులో పౌష్టికాహారం, రోజులో కనీసం గంట సేపు వ్యాయామం, శక్తికి మించిన అలసట, దుర్భరమైన నొప్పి లేకుండా చూసుకోవడం, రిలాక్సేషన్ ఎక్సర్‌సైజులు, తీవ్ర ఉద్రేకాలకు లోనుకాకుండా, కుంగిపోకుండా ఉండాలన్నారు. ఈ పాటి జాగ్రత్తలు పాటించినట్లయితే మానసిక రుగ్మతలు దరిచేరవని అన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ సీడీపీఓ వినీత దేవి, నోడల్ ఆఫీసర్ రమేష్, సైకాలజిస్ట్ సుస్మిత, ఫీజియోథెరపిస్ట్ జయశ్రీ, రమదేవి, శ్యామలాదేవి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే సబితమ్మను గెలిపించాయి

- సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే ఈ ఎన్నికల్లో సబితమ్మను ఎమ్మెల్యేగా గెలిపించాయని అల్మాస్‌గూడ 4వ డివిజన్ కార్పొరేటర్ సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డిని సంరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సబితమ్మను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి..బొకేను అందచేసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నియోజకవర్గంలో ప్రభుత్వ సహకారంతో కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులు మంజూరు చేయించి, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సబితమ్మ ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దిండు వెంకటేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సబితమ్మను కలసిన మర్రి నర్సింహారెడ్డి

నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్ గుల్ రైతు సేవా సహకార సంఘం బ్యాంకు చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో గురువారం గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను పూలమాలల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. తర్వాత శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



సుధీర్ రెడ్డిని సన్మానించిన శివశంకర్



నవతెలంగాణ - వనస్థలిపురం

ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని గురువారం వనస్థలిపురం డివిజన్‌కు చెందిన గంగ శివశంకర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గంగ శివ శంకర్ మాట్లాడుతూ ఎల్బీనగర్ అభివృద్ధి ప్రదాత దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అని కొనియాడారు. నియోజకవర్గంలో మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో శ్రీనివాస్, యాదయ్య, డాక్టర్ సుల పని కుమార్ బాబు, సాంబశివరావు, శేఖర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చోరీలకు
పాల్పడుతున్న నేరస్థుడు అరెస్ట్

నవతెలంగాణ - వనస్థలిపురం



తాళాలు వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసి, తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడుతున్న నేరస్థుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..రాయదుర్గం గ్రీన్ హిల్స్‌కు చెందిన సంద్ర మహేష్ పాత నేరస్థుడు. గతంలో జైలుకు వెళ్లి వచ్చాడు. ఇతనిపై వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు నమోదయ్యాయి. ఇతని వద్ద నుంచి ఐదు తులాల గోల్డ్ చైన్, ఐదు గ్రాముల బంగారు బ్రాస్లెట్, 8 గ్రాములు గోల్డ్ ఇయర్ స్టన్స్, ఆరు గ్రాముల బంగారు గొలుసు, రెండు గ్రాముల పిల్లల రింగ్స్ మొత్తం.. ఆరు తులాల ఆరు గ్రాములు, హెచ్ పి ల్యాబ్ టాప్, జేబీఎస్ స్పీకర్, ఆపిల్ పాడ్, సాంసంగ్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్టు సీఐ జలంధర్ రెడ్డి తెలిపారు.

శిక్షణా సంస్థ వ్యవస్థాపక దినోత్సవం

నవతెలంగాణ -నాగోల్

నాగోలు డివిజన్ బండ్లగూడలోని జి.ఎస్.ఐలో జీఎస్ఐ శిక్షణ సంస్థ 48వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు డైరెక్టర్ జనరల్ జనార్ధన ప్రసాద్ వర్చువల్‌గా పాల్గొనగా.. రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ ఎస్ కుటుంబరావు, అదనపు డైరెక్టర్ జనరల్ సిహెచ్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జనార్దన్ ప్రసాద్ మాట్లాడుతూ జీఎస్ఐటిఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, డ్రోన్ టెక్నాలజీ, లిడార్ వంటి అధునిక రంగాలలో శిక్షణను అందిస్తుందని తెలిపారు. ఎస్. కుటుంబరావు మాట్లాడుతూ హైదరాబాద్ లోని జీఎస్ఐటిఐ ప్రధాన కార్యాలయం, ఫీల్డ్ ట్రైనింగ్ సెంటర్లు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రాంతీయ శిక్షణా విభాగాలు కొత్తగా రిక్రూట్ అయిన జియో సైంటిస్ట్‌లకు శిక్షణనిస్తాయి మరియు జీఎస్ఐ ఉద్యోగులకు అధునాతన శిక్షణను అందిస్తాయని పేర్కొన్నారు. సి.హెచ్. వెంకటేశ్వరరావు, అదనపు డైరెక్టర్ జనరల్ మాట్లాడుతూ గతంలో జీఎస్ఐటిఐకి 5 సంవత్సరాల పాటు హె చ్ ఓ డి గా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని, ఈ గొప్ప సంస్థ అభివృద్ధిలో భాగమైనందుకు గర్వంగా ఉందని అన్నారు. డా. మాథ్యూ జోసెఫ్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ తన ప్రసంగంలో జీఎస్ఐటిఐ ఉద్భవించిన ప్రస్థానాన్ని వివరిస్తూ కొత్తగా రిక్రూట్ చేయబడిన జియోసైంటిస్టు మరియు జీఎస్ఐ ఉద్యోగులకు మాత్రమే కాకుండా దేశంలోని జియోసైంటిఫిక్ కమ్యూనిటీకి చెందిన అనేక ఇతర సంస్థలకు కూడా శిక్షణను అందించడం జరుగుతుందని



తెలిపారు. జి.ఎస్.ఐ శిక్షణా సంస్థ 7 డిసెంబర్, 1976న ప్రారంభించబడి విజయవంతంగా 47 సంవత్సరాల నుండి భూ వైజ్ఞానిక సంబంధిత విషయాలలో శిక్షణ ఇస్తూ 48 వ సంవత్సరంలోకి అడుగు పెడుతుందని జి ఎస్ ఐ ప్రజా సంబంధాల డాక్టర్. మల్లేశ్ గంజి, తెలిపారు. ఈ వేడుకల్లో జీఎస్ఐ శిక్షణ సంస్థ అధికారులు, ఉద్యోగులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార సంబరాలు



నవతెలంగాణ-సంతోష్‌నగర్

తెలంగాణ రాష్ట్ర నూతన సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ఓల్డ్ మలక్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం శ్రీ పోచమ్మ దేవాలయం చౌరస్తా వద్ద సంబరాలు నిర్వహించారు. తర్వాత స్థానికులకు స్వీట్లు పంచిపెట్టి..అనంతరం ఎల్బీనగర్ స్టేడియానికి నాయకులు, కార్యకర్తలు ప్రమాణ స్వీకారోత్సవానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ గ్రేటర్ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్, కాంగ్రెస్ నాయకులు ఆకుల రాజు, అరవింద్, విజయ్ కుమార్, రషీద్ భాయ్, నాగరాజు, రామకృష్ణ, చేగిరెడ్డి, చైన్ల శ్రీను, రాజేష్, ప్రణీత్, ప్రవీణ్, నాగమణి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- బడంగ్ పేట్

తెలంగాణ రాష్ట్ర సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని చౌరస్తాలో గురువారం కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి, సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, కార్పొరేటర్స్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి ,బండారి మనోహర్, శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర జై హిందు, బాలు నాయక్, రాకేష్, గట్టు బాలకృష్ణ, ఎస్ విజయకుమార్, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, రవికాంత్ రెడ్డి, ధీరజ్ రెడ్డి, మణికాంత్ రెడ్డి, కుమార్ తదతరులు పాల్గొన్నారు.



గ్యాస్
రీఫిలింగ్ చేస్తున్న ఇద్దరు అరెస్ట్

- 60 డొమెస్టిక్ సిలిండర్లు, 78 కమర్షియల్ సిలిండర్లు, రెండు టాటా ఏసీలు స్వాధీనం



నవతెలంగాణ-వనస్థలిపురం

డొమెస్టిక్ సిలిండర్లతో కమర్షియల్ సిలిండర్‌లకు గ్యాస్ రీఫిలింగ్ చేస్తున్న ఇద్దరి నిందితులను వనస్థలిపురం పోలీసులు, ఎల్బీనగర్ ఎస్ ఓటి పోలీసులు కలసి అరెస్టు చేశారు. ఈ ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి నేతృత్వంలో ఎస్ఐ జగన్ తెలిపిన వివరాల ప్రకారం.. కమ్మగూడ గ్రామంలోని టీచర్స్ కాలనీలో ఒక రేకుల షెడ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. పలస శంకర్, అంజయ్యలు కలిసి గృహ వినియోగదారుల సిలిండర్లను తీసుకుని అక్రమంగా ప్రజల ప్రాణాలకు హాని కలిగించే విధంగా కమర్షియల్ సిలిండర్‌లకు గ్యాస్ రీఫిలింగ్ చేస్తూ.. వనస్థలిపురం పోలీసులు, ఎల్బీనగర్ ఎస్ఓటి పోలీసులకు అడ్డంగా దొరికిపోయారు. ఈ నిందితుల వద్ద నుంచి 60 డొమెస్టిక్ సిలిండర్లు, 78 కమర్షియల్ సిలిండర్లు, టీఎస్ 07 యూకే 7558, టీఎస్ 07 యూకే 7387 నెంబర్లు గల టాటా ఏసీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్, పోలీసు ఎం రఘునందన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. తర్వాత ఇద్దరి నిందితుల్ని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు.

కరెంట్ వైర్లు తగిలి డీసీఎంలో కుర్కురే లోడు దగ్ధం

నవతెలంగాణ- వనస్థలిపురం



కరెంట్ వైర్లు తగిలి డీసీఎంలో ఉన్న కుర్కురే లోడు దగ్ధమైన ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని కాటేదాన్ నుంచి టీఎస్ 07 వి ఎన్ 2724 నెంబర్ గల డీసీఎంలో డ్రైవర్ వెంకటరెడ్డి కుర్కురే లోడుతో బయలుదేరాడు. వాహనం రిపేర్ రావడంతో ఆటోనగర్ చేరుకుంది. తెల్లారి జామున నాలుగు గంటలకు కరెంటు వైర్లు ఆ లోడ్‌కు తగిలాయి. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి కుర్కురే లోడు దగ్ధమైంది. వెంటనే సమాచారం అందుకున్న అగ్నిమాపక దళం మంటలను అదుపు చేయడంతో డీసీఎంకు ఎలాంటి నష్టం వాటిల్ల లేదు. డీసీఎం ఓనర్ వెంకట్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు.

అట్టహాసంగా
దివ్యాంగుల అవార్డుల ప్రదానోత్సవం

నవతెలంగాణ - చైతన్యపురి

మేరీ గ్లోరి - లిలియన బ్రెకెల్‌మాన్స్ దివ్యాంగుల అవార్డు -2023 కాథలిక్ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో లిలియన్ ఫౌండేషన్ సంస్థ సహకారంతో తూముకుంట మున్సిపాలిటీలోని దేవరయాంజిల్‌లోని చాయ్ ట్రైనింగ్ సెంటర్‌లో బహుమతుల ప్రదానం కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. దేశ వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులకు, పేదలకు సేవలందిస్తున్న సంస్థలకు చాయ్ - లిలియానా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మేరీ గ్లోరి - లిలియన బ్రెకెల్‌మాన్స్ అవార్డుల ప్రదానోత్సవాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తున్నామని సంస్థ (లిలియన్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు)' దివ్యాంగుల జీవితాలలో చెప్పుకోదగిన ఆదర్శప్రాయమైన మార్పులను తీసుకువచ్చారని అన్నారు. ఈ అవార్డుల ముఖ్య ఉద్దేశ్యం దివ్యాంగుల అభివృద్ధి కోసం పని చేసిన ఈ ఇద్దరు గొప్ప మహిళలను గౌరవించడం కోసం ఈ అవార్డును స్థాపించారని తెలిపారు. అవార్డులతో పాటు నగదు పురస్కారాలు అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లిలియానే ఫౌండేషన్ డైరెక్టర్ ఎరిక్ మెన్, సిబిఎం ఇండియా ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ సోనీ థామస్, జనరల్ మేనేజర్ వి - గార్డ్ ఇండస్ట్రీస్ బాబు అరవల్, డిప్యూటీ జనరల్ మేనేజర్ వి - గార్డ్ ఇండస్ట్రీస్



డైరెక్టర్ జనరల్ ఫాదర్ మాత్యు అబ్రహం అన్నారు. తర్వాత ఆయన చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిస్టర్ డాక్టర్ మేరీ గ్లోరి (చాయ్ వ్యవస్థాపకురాలు), లిలియన బ్రెకెల్‌మన్స్ ప్రదీష్, అఖిల్ పాల్, సెన్స్ ఇంటర్నేషనల్ ఇండియా డైరెక్టర్, చాయ్ సంస్థ సిబ్బంది డా. సమీర్, బెన్నీ అంటోనీ, విశాల్ గుప్తా, ఎం.కే రాజు, సోమ శేఖర్, వెంకటరావు, దీప్తి, మనిష్ తదితరులు పాల్గొన్నారు.

పాండవోద్యోగ విజయాలు
నాటక దృశ్యాలు కనువిందు





నవతెలంగాణ-కల్చరల్

బావా ఎప్పుడు వచ్చితీవు, ఎక్కడ నుంచి రాక, వంటి పద్యాలను కృష్ణ పాత్ర ధారి వెంకటకృష్ణ రాగ లయ సహితంగా ఆలపించగా అర్జున పాత్రధారి జంగయ్య గౌడ్, దుర్యోధన పాత్రధారి సాంబ శివా రెడ్డి అందుకు సరివృజ్జీగా పద్యాలను అలపించి శ్రోతలను రసానందమ్ లో ముంచెత్తారు. రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై కల్పన కళా నికేతన్ నిర్వహణలో భాషా సంస్కృతిక శాఖ సౌజన్యం తో తిరుపతి వెంకట కవులు రచించిన పాండవోద్యోగ విజయాలు లోని శయన దృశ్యం, కృష్ణ రాయ బార దృశ్యం ఆసక్తికరంగా ప్రదర్శించారు సభా కార్యక్రమంలో అతిథులుగా ప్రముఖ కవి డాక్టర్ ఎం.కే.రాము,నటుడు డాక్టర్ అక్కిరాజు సుందరరామకృష్ణ తదితరులు పాల్గొని కృష్ణ పాత్రధారి నటన ఆహార్యంను, అర్జున దుర్యోధన పాత్రధారుల అభినందించారు.

సంస్కృతీ పరిరక్షకులు నేటి బాలలు

నవతెలంగాణ-కల్చరల్

నేటి బాల కళాకారులు భవిష్యత్తు సంస్కృతీ పరిరక్షకులు అని పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. కీర్తి ఆర్ట్స్ నిర్వహణలో రవీంద్రభారతి ప్రధాన వేదిక పై భారత పూర్వ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా నృత్య హారతి కార్యక్రమం జరిగింది.

ముఖ్య అతిథిగా శ్రీనివాస్ గుప్త పాల్గొని మాట్లాడుతూ పిల్లలు విద్యతో పాటు ఏదో కళలో ప్రవేశం కలిగి ఉండాలని తల్లిదండ్రులు వారిని ఆ దిశగా ప్రోత్సహించాలని సూచించారు. పోలీస్ ఉన్నతాధికారి రామ దాసు రమావత్, కొండవీటి జయ ప్రసాద్ తదితరులు పాల్గొన్న సభకు దైవజ్ఞ శర్మ అధ్యక్షత వహించారు. బిందు లిమ్మ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాట్య కళాకారులకు నటరాజ నంది శివ పురస్కారాలు బహుకరించారు.



మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ


- నూతన సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారంతో 6 గ్యారంటీల అమలు



నవతెలంగాణ-బంట్వారం

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోచారం వెంకటేశం అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో గురువారం ఎల్బీ స్టేడియంలో నూతన సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం అనంతరం 6 గ్యారంటీలపై సీఎం రేవంత్ రెడ్డి సంతకం చేయడం గొప్ప విషయమని వారు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 పథకాలను అమలు చేస్తామని, చెప్పిన మాట ప్రకారం అమలు చేస్తామని తెలిపారు. పదేండ్ల కేసీఆర్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్‌ను రేవంత్‌రెడ్డి అధికారంలోకి తెచ్చారని తెలిపారు. తెలంగాణ తల్లి సోనియాగాంధీ ఆకాంక్ష, తెలంగాణ ప్రజల ఆకాంక్ష ఫలించిన శుభ సందర్భం అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందిన గడ్డం ప్రసాద్ కుమార్‌కు స్పీకర్ పదవి ఇవ్వడం నియోజకవర్గ ప్రజల అదృష్టం అన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన గుజ్జుల మహేశ్



నవతెలంగాణ-తలకొండపల్లి

సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన పథకాలను కచ్చితంగా అమలు చేస్తుందని తెలిపారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని ప్రభుత్వం నిలబెడుతుందని తెలిపారు. పదేండ్ల పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇప్పుడు ప్రజల సమస్యలు పరిష్కరం అవుతాయని తెలిపారు. కాంగ్రెస్ హాయంలో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు

- మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- టీఎస్‌యుటీఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ వెంకటరత్నం, రాములు

నవతెలంగాణ-కోట్‌పల్లి



తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఎంపికైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ వెంకటరత్నం, ఏ రాములు అభినందనలు తెలిపారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో, జిల్లాలో ప్రభుత్వం విద్య అభివృద్ధి కార్యక్రమాలకు చేపట్టే కార్యక్రమాలకు టీఎస్ యుటిఎఫ్ ఎల్లవేళల సహకరిస్తుందని ఉపాధ్యాయుల సమస్యలపై ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలన్నిటిని వీలైనంత త్వరగా అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం చూపాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

రాంపూర్‌లో 11న కొబ్బరికాయలు వేలం పాట

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వెలసిన పలు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు ఈ నెల 11వ తేదీన బహిరంగ కొబ్బరికాయలు వేలం పాట నిర్వహిస్తున్నట్టు ఆలయ ఈఓ స్నేహలత గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఈ నెల 23/12/2023 నుంచి 1/1/2024 తేదీ వరకు శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. జాతర సమయంలో కొబ్బరికాయలు అమ్ముకోవడానికి కొబ్బరికాయలు వేలపాటలో పాల్గొనవలసిన వారు రూ.5 వేలు డిపాజిట్ చేసి రాంపూర్ గ్రామపంచాయతీ దగ్గర ఉదయం 11:30 నిమిషాలకు నిర్వహించి వేలం పాటలో పాల్గొనవలసిందిగా ఆలయ ఈఓ స్నేహలత తెలిపారు.

సీఎం ప్రమాణ స్వీకారానికి తరలిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పెద్ద ఎత్తున్న తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిన్నాల దామోదర్, గాదే రేణు రెడ్డి, మట్ట అంజయ్య, శెట్టి రాజశేఖర్, సోప్పరి శ్రీనివాస్, జక్కుల మల్లయ్య,ఏదుల శ్రీకాంత్, ఏదుల మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి తరలిన నాయకులు



నవతెలంగాణ-ధారూర్

మండల పరిధిలోని మైలారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఎల్బీ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా తరలివెళ్లారు. వెళ్లిన వారిలో నాయకులు మదులపల్లి దాసు,శ్రీనివాస్ బందయ్య, రెడ్యానాయక్ సుధాకర్ తదితరులు ఉన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని వెల్జాల్, చౌదర్‌పల్లి గ్రామాలకు చెందిన నూతన దంపతులను గార్డెన్‌లోని గురువారం జరిగిన శుభకార్యంలో పాల్గొని నూతన వధూవరులను ప్రకాష్ నికిత, రాఘవేందర్ కీర్తిలను మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, బీఆర్ఎస్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. కార్యక్రమంలో సర్పంచులు చంద్రయ్య, హైమావతి రమేష్, ఎంపీటీసీ పెంటమ్మ కుమారుడు రామస్వామి, నాయకులు విష్ణువర్దన్ యాదవ్, బోదాస్ జంగయ్య, శ్రీరామ్, శ్రీనివాస్, గోవర్దన్ గౌడ్, ఆంజనేయులు, భాస్కర్, యాదయ్య విజయ్ కుమార్, పరంధాములు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT & SESSIONS JUDGE -CUM- PRINCIPAL FAMILY COURT JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: KUKATPALLY
G.W.O.P. NO 26 OF 2023

Between:
1. Somali Purkayastha W/o Late Sri. Debapratim Purkayastha, Aged about 41 years, Occ: Pvt Employee,
2. Supratim Purkayastha S/o Late Sri, Debapratim Purkayastha, Aged about 15 years, Occ: Student, Above 1 &2 are R/o H. No: 9-7-143, Sai Sagar Enclave,Hasmathpet Village, Balanagar Mandal, Medchal-Malkajgiri District – 500009 ...Petitioners

And

1. Mr. Fakhruddin Saifuddin Zakir, S/o Late Saifuddin Zakir,Aged about 61 years, Occ: Business, R/o H. No: 1-33-28, Plot No: 34/34/A, Victory Residency,Flat No: 401, RTC Colony, Tirumalagiri, Alwal Hyderabad – 500015
2. All Concerned ...Respondents

To,
All Concerned,

Please take notice that the Petitioners above named filed the above OP UNDER SECTION 8(2)(A) OF HINDU MINORITY AND GUARDIANSHIP ACT AND SECTION 29 OF THE GUARDIANS & WARDS ACT.1890, praying this Honourable Court to declare that the 1 st Petitioner Smt. Somali Purkayastha, mother of the 2 nd Petitioner herein, as the natural guardian, mother and next friend of the minor 2 nd Petitioner herein by name Master Supratim Purkayastha and also consequently seeking permission to the 1 st Petitioner to sell the Schedule mentioned property, by herself and also on behalf of the minor 2 nd Petitioner, being his mother and natural guardian, in favour of the 1 st Respondent in the above OP. The above OP stands posted to 11-01-2024. If any person/s is/are claiming to be the guardian of the said minor 2 nd Petitioner or having any manner of right, title or interest in and over Schedule property, or having any objection to the above sale transaction, may appear before the above court on 11-01-2024 at 10.30 a.m. either in person or through your Advocate/s, and submit your contentions with documentary evidence, failing which, the matter will be heard and decided exparte.

SCHEDULE PROPERTY

All the property vide house bearing no. 9-7-143 on Plot Nos. 143/Part and 142/Part, consisting of Ground Floor, First Floor and Second Floor (Triplex) together with Plinth area of 3100Sq.ft, Land admeasuring 167 Sq.yds, or 139.51 sq.mts., situated at Sai Sagar Enclave, Hasmathpet Village, Balanagar Mangal, GHMC-Kukatpally Circle, Medchal-Malkajgiri District, Telangana State for Valuable sale consideration, as under sale deed document No. 869/2021 dated: 19-02-2021 registered at SRO Balanagar, bounded on the:North by: 30' Wide Road,South by: Plot Nos. 134/Part & 135/Part, East by: Plot No. 143/Part, West by: Plot No. 142/Part

(BY ORDER OF THE COURT)
Kukatpaly, N. Uma Devi
Advocate
Office at: H. No : 207/B, BK Guda, SR Nagar, Ameerpet, Hyd – 038
Cell: 9966777725
Counsels for Petitioners

NOTICE
INTHE COURT OF THE HON'BLE PRL DISTRICT & SESSIONS JUDGE AT SIRCILLA
OS No. 19 of 2018

Between:
Gandra Umarani & Another ...**Plaintiffs**

And

Ponugoti Rama Devi & 31 Others ...**Defendants**

To
D15: Sivakumar Thiyagasamadram s/o. T.S. Sabesan, aged 52 years, occ Employee, r/o. H.No. 12-5-65/1, Flat no. 102, Harsha Sethuram Unique Apartments, Vijayapuri Colony, Tarnaka, Secunderabad
D16: Soumya Sivakumar w/o. T.S. Siva Kumar, aged 45 years, occ: Household, r/o. H.No. 12-5-65/1, Flat no. 102, Harsha Sethuram Unique Apartments, Vijayapuri Colony, Tarnaka, Secunderabad

Whereas the above named plaintiffs filed above referred suit against the defendants no. 1 to 32 for partition and separate possession of suit schedule property and for declaration that, the Regd. Documents executed in favour of defendants with respect of suit schedule property are null and void and not binding on the plaintiffs.

Take notice that the above suit is posted ore 11-12-2023 at 10.30 A.M. for the appearance of you the defendants no. 15 & tó in person or through duly authorized Counsel, before this Hon'ble Court, failing which the matter would be adjudged in your absence.

//// BY ORDER OF THE COURT////
S. VASANTHAM
ADVOCATE, SIRCILLA
MOBILE NO: 9440432632

NOTICE
INTHE COURT OF THE HON'BLE PILL DISTRICT & SESSIONS JUDGE AT SIRCILLA
OS No. 19 of 2018

Between:-
Gandra Umarani & Another ...**Plaintiffs**

And

Ponugoti Rama Devi & 31 Others ....**Defendants**

To
D8: Kiranmai V.S.L. Pothuraju w/o. Srikanth V. Potharaju, aged 45 years, oce Household, to. Flat no. 404, Surya Towers, H.No. 1-1-486 to 507, New Bakaram, Gandhi nagar, Hyderabad : Karra Srihari s/o. Someshwara Rao, aged 58 years, oce: Service,**D10** ro. H.No. 6-3-1068/A, N.G.O. Colony, Vanasthalipuram, Hyderabad **D17:** Dr. Bhagavanthula Suryanarayana Murthy late Bhagavanthula Tandava Krishna Murthy, aged 78 years, occ: Doctor, to. H.No. 2-8-293/82/?/788, Plot no. 785, Road no. 36, Jubilee Hills, Hyderabad **D18:** P. Mrudula Djo. Hanuma Prasad, aged 31 years, occ: Household, r/o.H.No.3-11-41/2, Mallapur, HCL Nagar, Nacharam, Hyderabad **D20:** Ivaturi Ajoy Kumar s/o. Chinna Veera Basava Raju, aged 58 years, occ: Former, ro. Flat no. 304, Ashiana Apartments, Gold Spot House, Ananda Nagar Colony, Khairathabad, Hyderabad **D21:** Vadier Subramanya Bhat s/o. Neelakanta Bhat, aged 82 years, occ. RetiredArmy Officer, z/o. H.No. 3-6-69/3, Avanthi nagar, Basheerbagh, Hyderabad **D22:** Mukkamala Satya Sudhakar s/o. Venkata Laxmi Narsimha Rao, aged 46 years, occ: Employee, t/o. MCH No. 371, Manikanth Apartments, Vidyanagar, Hyderabad

Whereas the above named plaintiffs filed above referred suit against the defendants no. 1 to 32 for partition and separate possession of suit schedule property and for declaration that, the Regd. Documents executed in favour of defendants with respect of suit schedule property are null and void and not binding on the plaintiffs.

Take notice that the above suit is posted on: 11-12-2023 at 10.30 A.M. for theappearance of you the defendants no. 8 to 10, 17, 18 & 20 to 22 in person or throughduly authorized Counsel, before this Hon'ble Court, failing which the matter would beadjudged in your absence.

// BY ORDER OF THE COURT//
S. VASANTHAM
ADVOCATE, SIRCILLA
MOBILE NO: 9440432632

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE: AT BHONGIR
I.A.NO. 01 OF 2020
IN
O.S.NO.02 OF 2020

BETWEEN:
Garlapati Bhaskar ....Petitioner/ Plaintiff

AND

Garlapati Prakasham and others ....Respondents/Defendants

NOTICE

To
2. Garlapati Kanaka Rathnam, W/o. Late G.Laxmaiah,
3. Garlapati Vasantha, D/o. Late Laxmaiah,
4. Garlapati Sudershan, S/o. Late Laxmaiah,
5. Garlapati Goutham, S/o. Late Laxmaiah,
6. Garlapati Srinivas, S/o. Late Laxmaiah,
7. Garlapati Venugopal, S/o. Late Laxmaiah,

All are R/o. H.No.3-49/6/2, Vasavi Nagar, Old Alwal, Ranga Reddy District, Represented by their GPA Holder Garlapati Venugopal, S/o. Late Laxmaiah, R/o. H.NO.3-49/2. Vasavi Nagar, Old Alwal, Ranga Reddy District (As per Regd GPA Doc.No.26/IV/2009, dated 14-12-2009 SRO -Bhongir)
10. Thoudaboina Anjaneyulu, S/o. T. Narsaiah, R/o. H.No.1-9-381/1/141, Nagarjuna Colony, Kushaiguda, Ranga Reddy District.
11. Malyala Ganesh, S/o.Pentalah, R/o. H.No.1-9-142, Kapra, Keesa Mandal, Ranga Reddy District.
12. Medagoni Nagesh, S/o. Late Narsimha, R/o. H.No.1-9-200, Kushaiguda, Kapra, Ranga Reddy District.
13. Silam Srinivas, S/o. Balakistaiah, R/o.H.No.1-2-161/1,Kushaiguda, ECIL Post, Ranga Reddy District.
21. Uchinthala Venkatesh, S/o. Narsimhulu, R/o. H.No.3-1-226/A, Bahadurguda, SBH Colony, LB Nagar, Hyderabad.
33. Gandham Mallesh, S/o. Veeraiah, R/o. H.No.11-14-16/1/526, NTR Nagar, Near LB Nagar, Hyderabad.

That the above case is posted 23-01-2024 for your appearance and in case, if you the above addressee herein fail to attend before the above said court in the above said case on 23-01-2024 at 10.30AM, the matter will be decided exparte.

// BY THE ORDER OF THE HONBLE COURT//
G. SREENIVAS REDDY
ADVOCATE: BHONGIR.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNOR CIVIL JUDGE SANGAREDDY DISTRICT AT SANGAREDDY
O.S. NO. 453 OF 2021

Between:
Medi Shanta & another. ... Plaintiffs

AND

JulakantiNarsimhulu & others ... Defendants

To,
1. B.Damodar Reddy S/o Venkat Narsimha Reddy, Aged 65 years, Occ : business R/o B.D. Reddy Garden, Chaitanya Colony, B.N.Reddy Nagar, Hyderabad
2. M/s Cygnuss Educational Society , Represented by its Secretary, T.Jhansi Rani W/o A.Shiva Prasad, Aged 48 years, Off Flat No. 402, Prithvi Apartments,Sree Vesai Projects, Kompally, Hyderabad

NOTICE

Please take notice that the Plaintiffs have filed the above suit. i.e., O.S. No. 453 of 2021 along with I.A No. 140/2021 against you on the file of the Hon'ble III Additional Junior Civil Judge at Sangareddy, and the Hon'ble Court was pleased to order for substituted service on you through this news paper for your appearance on 19.01.2024 at 10.30 AM, and if you fail to appear before the Hon'ble Court on the above said date and time, the matter will be decided in your absence.

//By order of the Court//
P. ANIL KUMAR
Advocate
5-24, Sunil Complex
Chandanagar
Hyderabad -50

IN THE COURT OF THE HON'BLE MACT/XXVI ADDL.CHIEF JUDGE CITY CIVIL COURT; AT HYDERABAD
O.P.No. : 1306 of 2023

Between:
P.Laxminarayana ...Petitioner

A N D

State Express &another ...Respondents

To
1.State Express repby its Gurpal Singh Makkar, Age Major, Occ: Business, R/o. Plot No.142,Shilpa Avenue Colony Hydernagar Hyderabad-49
3.A.Rajesh S/o.Raju, Age:Major, Doc: Driver, R/0.5-75, Narmetta, Jangoan

Please take notice that the above petitioner had filed the case for grant of compensation for the injuries sustained by me in a motor vehicle accident which occurred on 7-3-2023 under the limits of P.S.Jawaharnagar. The above case is posted to 11-12-2023 10-30 AM for your appearance and counter. If you fail La appear before this Hon'ble Court on specified date and time either in person or through an advocate, else the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)
P.V.RAMANA MURTHY
Advocate
H.NO. 3-7-6 Sri Sai Nagar Colony, Mansoorabad L.B.Nagar, Hydr,rabad-68
Cell 9391008850

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE: AT BHONGIR
O.S.NO.02 OF 2020

BETWEEN:
Garlapati Bhaskar ...Plaintiff

AND

Garlapati Prakasham and others ... Defendants

NOTICE

To
2. Garlapati Kanaka Rathnam, W/o. Late G. Laxmaiah,
3. Garlapati Vasantha, D/o. Late Laxmaiah,
4. Garlapati Sudershan, S/o. Late Laxmaiah,
5. Garlapati Goutham, S/o. Late Laxmaiah,
6. Garlapati Srinivas, S/o. Late Laxmaiah,
7. Garlapati Venugopal, S/o. Late Laxmaiah,

All are R/o. H.No.3-49/6/2, Vasavi Nagar, Old Alwal, Ranga Reddy District, Represented by their GPA Holder Garlapati Venugopal, S/o. Late Laxmaiah, R/o. H.NO.3-49/2, Vasavi Nagar, Old Alwal, Ranga Reddy District (As per Regd GPA Doc.No.26/IV/2009, dated 14-12-2009 SRO-Bhongir)
10. Thoudaboina Anjaneyulu, S/o. T. Narsaiah, R/o. H.No.1-9-381/1/141, Nagarjuna Colony, Kushaiguda, Ranga Reddy District.
11. Malyala Ganesh, S/o.Pentaiah, R/o. H.No.1-9-142, Kapra, Keesa Mandal, Ranga Reddy District.
12. Medagoni Nagesh, S/o. Late Narsimha, R/o. H.No.1-9-200, Kushaiguda, Kapra, Ranga Reddy District.
13. Silam Srinivas, S/o. Balakistaiah, R/o. H.No.1-2-161/1, Kushaiguda, ECIL Post, Ranga Reddy District.
21. Uchinthala Venkatesh, S/o. Narsimhulu, R/o. H.No.3-1-226/A, Bahadurguda, SBH Colony, LB Nagar, Hyderabad.
33. Gandham Mallesh, S/o. Veeraiah, R/o. H.No.11-14-16/1/526, NTR Nagar, Near LB Nagar, Hyderabad.

That the above case is posted 23-01-2024 for your appearance and in case, if you the above addressee herein fail to attend before the above said court in the above said case on 23-01-2024 at 10.30AM, the matter will be decided exparte.

// BY THE ORDER OF THE HON'BLE COURT//
G. SREENIVAS REDDY
ADVOCATE: BHONGIR.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: RAJENDRA NAGAR
O.S.NO.573 OF 2023

BETWEEN:-
SYED ANWAR
And others .....PLAINTIFFS

A N D

THE TAHSILDAR, Shamshabad Mandal And others ....DEFENDANTS

To
D-2 ALL CONCERNED

NOTICE

The Plaintiffs had filed the above suit for Declaration to declare the Plaintiffs are the absolute owners and possessors of Open Plot No.25, admeasuring 200 sq.yds or 167.2 sq.mts in Sy.No.28, situated at Rasheedguda Village, Shamshabad Mandal, Ranga Reddy District and bounded on **North**: 30 Feet Wide Road, **South**: Plot No.8, **East**: 30 Feet Wide Road and **West**: Plot No.36 and consequently declare the Plaintiffs as the legal heirs of Late Shahana Banu inrespect of above said property. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to **27.12.2023 at 10.30a.m**. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
B.SHIVA KUMAR,
B.BHUSHAN,
Advocates,
Flat No.203, S.V's Sreeja Residency, Sri Laxmi Ganesh Nagar Colony, Bairamlguda, Karmanghat
Hyderabad – 500 079.

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL, DISTRICT & SESSIONS JUDGE AT SIRCILLA
O.S. No. 19 of 2018

Between:-
Gandra Umarani & Another ...**Plaintiffs**

And

Ponugoti Rama Devi &31 Others ....**Defendants**

To.
D14: K.5.JL. Murthy s/o. K.S.N. Prasad, aged 50 years, occ: Advocate, r/o. Flat no.314, Block-B, Green Gold Apartments, Station Road, Malkajgiri, Hyderabad

Whereas the above named plaintiffs filed above referred suit against the defendants no. 1 to 32 for partition and separate possession of suit schedule property and for declaration that, the Regd. Documents executed in favour of defendants with respect of suit schedule property are null and void and not binding on the plaintiffs.

Take notice that the above suit is posted ore 11-12-2023 at 10.30 A.M. for the appearance of you the defendant no. 14 in persen or through duly authorized Counsel, before this Hon'ble Court, failing which the matter would be adjudged in your absence.

//// BY ORDER OF THE COURT////
S. VASANTHAM
ADVOCATE, SIRCILLA
MOBILE NO: 9440432632

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT. AT: HAYATHNAGAR.
O.S.NO. 908 OF 2023.

Between:
Ritika Arora .....Plaintiff

A N D

Tahsildar Abdullapurmet Mandal & another .....Defendants

To,
All Concerned ... Defendant No.2

Please take notice that the Plaintiff has filed the above suit against the Defendants herein to declare her as the legal heirs of deceased Singaraju Vijaya @ Vijaya Ramarao Singaraju and consequently to declare her as the sole, absolute owner and peaceful possessor of the suit schedule property. The above suit is posted to 27-12-2023. You are hereby summoned to appear before the Hon'ble Court on 27-12-2023, at about 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULE PROPERTY

All that the Plot bearing No.339, admeasuring 500 Sq.yds., or 418.05 Sq.mtrs., in Sy.No.429, situated at Pasmamla Village, previously Hayathnagar Revenue Mandal, presently Abdullapurmet Mandal, previously Pasmamla Gram Panchayath, presently Pedda Amberpet Municipality, Ranga Reddy District and bounded by:
NORTH : Plot No.340
SOUTH : Plot No.338
EAST : Plot No.355
WEST : 60' Wide Road

(BY ORDER OF THE COURT)
M/s.HEMANTH PRAVEEN KUMAR
Advocate & Associates
Plot No.71, Raghavendra Nagar, Hayathnagar, Hyderabad
Counsel for the Plaintiffs.

గౌరవనీయులు III అదనపు జూనియర్ సివిల్ జడ్జి సంగారెడ్డిజిల్లా కోర్టులో సంగారెడ్డి

O.S. NO. 453 OF 2021

మధ్య:
మేడి శాంత & మరొకరు. ...వాదిదారులు

మరియుజి

జూలకంటి నర్సింహులు & ఇతరులు ... ప్రతివాదులు

కు,
1. బి. దామోదర్ రెడ్డి S/o వెంకట్ నర్సింహ రెడ్డి, వయస్సు 65 సంవత్సరాలు, Occ : వ్యాపారం R/o B.D. రెడ్డి గార్డెన్, చైతన్య కాలనీ, బి.ఎన్.రెడ్డి నగర్, హైదరాబాద్
2. M/s సిగ్నస్ ఎడ్యుకేషనల్ సొసైటీ , దాని కార్యదర్శి T.ఝాన్సీరాణి ప్రాతినిధ్యం వహిస్తున్నారు W/o ఎ.శివ ప్రసాద్, వయస్సు 48 సంవత్సరాలు, ఆఫ్ ఫ్లాట్ నం: 402, పృథ్వీ అపార్ట్మెంట్స్, శ్రీ వేసాయి ప్రాజెక్ట్స్, కొంపల్లి, హైదరాబాద్

నోటీసు

వాదిదారులు పై దావా వేసినట్లు దయచేసి గమనించండి. అంటే, O.S. సంగారెడ్డిలోని గౌరవనీయులైన III అదనపు జూనియర్సివిల్ జడ్జి ఫైల్పై మీకు వ్యతిరేకంగా O.S. No. 453 of 2021 along with I.A No. 140/2021 మరియు గౌరవనీయన్యాయస్థానం ఈ వార్తాపత్రిక ద్వారా మీపై ప్రత్యామ్నాయ సేవకోసం ఆదేశించడం జరిగింది. మీరు 19.01.2024న ఉదయం10.30 గంటలకు హాజరు కావడానికి మరియు పైన పేర్కొన్న తేదీమరియు సమయానికి మీరు గౌరవనీయమైన కోర్టుకుహాజరు కావలెను. లేనిచో కేసుమీపరోక్షంలోనిర్ణ యించబడుతుంది.

//కోర్టు ఆదేశానుసారం//

పి. అనిల్ కుమార్
న్యాయవాదిజి
5-24, సునీల్ కాంప్లెక్స్
చందానగర్
హైదరాబాద్ -50

IN THE COURT OF THE HON'BLE Ist ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT GODAVARIKHANI
O.S. No. [52] of 2020

Between:-
Utla Sujatha @ Ravula Sujatha. ...Plaintiff.

A N D

Ravula Devakarna @ Devakaruna & 4 Others. ...Defendants.

SUMMONS

To
The Defendant No.5:-
Thamarada Mrutyunjaya Charyulu, S/o. Gopacharyulu, Aged: 73 years, Occ: Retd. Employee, R/o. H.No.1-18-43G2-MES, Near Vaishnavi Matha Temple, Venkatapuram locality of Secunderabad. ...Defendant No.5.

Whereas the Plaintiff above named has filed the above Suit No. 52 of 2020 on the file of the Hon'ble Ist Additional Junior Civil Judge' Court at Godavarikhani, Peddapalli District against you and some other Defendants and the above Suit is posted to 18-12-2023 for your appearance and Written Statement.

Therefore, take notice that the above Suit O.S. No. 52 of 2020 on the file of the Hon'ble Ist Additional Junior Civil Judge' Court at Godavarikhani is **posted to 18-12-2023** for your appearance and Written Statement. In case of default, the Suit will be heard and determined in your absence.

// By Order of the Hon'ble Ist Addl Jr. Civil Judge's Court at Godavarikhani //
Sd/-
PURMA SRINIVAS,
Advocate,
Counsel for the Plaintiff
H.N.o.15-3-398, LB NAGAR, GODAVARIKHANI, Peddapalli Dist.
Cell: 7013602278.

IN THE COURT OF THE PRL SENIOR CIVIL JUDGE: AT : IBRAHIMPATNAM
I.A. NO 633 OF 2023
IN
O.S. NO. 209 OF 2022

Between:-
Katta Venkata Siva Prasad S/o Venkateshwara Rao, aged about 43 years, resident of Flat No 9, Block no.18, Kendriya Vihar, Mayuri nagar, Miyapur, Hyderabad .....Petitioner/Defendant

AND

Katta Radhika Nandana W/o. Venkata Siva Prasad, aged 40 years, R/o.H.No.8-3-988/24, Plot No.24, Srinagar Colony, Hyd .....Respondent Plaintiff

PUBLIC NOTICE

The general public is hereby informed that my client Katta Venkata Siva Prasad S/o Venkateshwara Rao, aged about 43 years, resident of Flat No.9. Block no.18, Kendriya Vihar, Mayuri nagar, Miyapur, Hyderabad, the respondent/plaintiff has filed a suit for Declaration in respect of suit schedule property.

Take notice that the said suit is posted on 22-12-2023 for your appearance Appear on **22-12-2023 at 10:30.a.m.** either in person or through your Advocate to file your objections in the matter, failing which the matter will be decided as for the record available with the court.

//By Order of the Hon'ble Court//
G.Ramachander Rao,
Advocate
H.No.10-1-74/2, Srinivasa Nagar, Lingojiguda, Hyderabad-035.
Cell: 8977882895, 8317572184

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE,HYDERABAD DIST,C.C.C.AT::HYDERABAD
OS.NO.5257 OF 2023

Between:
1. Makam Laxmi bhai w/o. Late Makam Narasimulu, Aged about 61Years, Occ: House wife, R/o. 12-1-487/2, Sitharam Bagh, Asif Nagar, Hyderabad-28
2. Makam Krishna s/o. Late Makam Narasimulu, Aged about 49 years, Occ: Business, R/o. 12-1-487/2, Sitharam Bagh, Asif Nagar, Hyderabad-28.
3. Madasu Swapna w/o Madasu Sridhar, Aged about 39 Years, Occ : House wife, R/o. 18-6730, Lal darwaza, Charminar, Telangana-53
4. Macherla Swathi w/o Surya Prakash, Aged about: 35 years, Occ: House wife, R/o. 22186/A.7, Ramakrishna Nagar, Bagh Amberpet, Hyderabad-13. ......Plaintiffs

AND

1. The Tahasildar, Asif Nagar Mandal, Hyderabad, District, TS
2. All Concerned .....Defendants

TO,
All Concerned,

The Defendants are hereby put to notice that above referred Plaintiffs have filed above suit for declaring them as legal heirs of Late Sri. LATE MAKAM NARSIMULU. The above Hon'ble Court ordered for taking out publication against the Defendant No.2 and posted said suit on 11.12.2023for their appearance. If any persons having any claim or objections etc, in the above regard may appear on said date before above Hon'ble Court at 10.30 A.M. either in person or through counsel and submit their version. If there are no such claims received on said date, this Hon'ble Court will proceed and dispose of suit hearing the other parties to suit.

//BY ORDER//
Sd/-
A. MANIKANATA
Advocate
Office at #17-388/32, Laxminagar Colony,Saidabad, Hyderabad, TS.
Mobile No.9949837788

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE: AT : IBRAHIMPATNAM
I.A. NO 634 OF 2023
IN
O.S. NO. 209 OF 2022

Between :-
Katta Venkata Siva Prasad S/o. Venkateshwara Rao, aged about 43 years, resident of Flat.No.9, Block no. 18, Kendriya Vihar, Mayuri nagar, Miyapur, Hyderabad .....Petitioner/Defendant

AND

Katta Radhika Nandana W/o. Venkata Siva Prasad, aged 40 years, R/o.H.No.8-3-988/24, Plot No.24, Srinagar Colony, Hyd .....Respondent/Plaintiff

PUBLIC NOTICE

The general public is hereby informed that my client Katta Venkata Siva Prasad S/o Venkateshwara Rao, aged about 43 years, resident of Flat No 9, Block no. 18, Kendriya Vihar, Mayuri nagar, Miyapur, Hyderabad, the respondent/plaintiff has filed a suit for Declaration in respect of suit schedule property.

Take notice that the said suit is posted on 22-12-2023 for your appearance Appear on **22-12-2023 at 10:30 am,** either in person or through your Advocate to file your objections in the matter, failing which the matter will be decided as for the record available with the court.

//By Order of the Hon'ble Court//
G.Ramachander Rao,
Advocate
H.No.10-1-74/2, Srinivasa Nagar. Lingojiguda, Hyderabad-035.
Cell: 8977882895, 8317572184

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE CUM FAMILY COURT JUDGE AT: MALKAJGIRI
O.S.No. 98 of 2016

Between:
Sri.K.NARSING .....Plaintiff

AND

Sri.T.SUDHAKAR & Others .....Defendants

To,
Sri.T.SUDHAKAR, S/o.T. Seshagiri Rao, Age 51 years, Occ:Business, R/o.Plot No.11, Tirumala Nagar Colony, Meerpet, Moula-Ali, Hyderabad-040.

Please take notice that above O.S. No.98/2016 is posted on **08-01-2024** for your appearance.

Hence you are hereby summoned to appear in the said court either in person or by an Advocate on **08-01-2024 at 10.30 AM.,** failing which the matter will be decided in your absence as per law.

"BY ORDER OF THE COURT"
sd/
K.VENKATA CHARY
K.VIJAYA KUMAR & T.S. Sudheer Kumar
Advocates,
Flat No.101, Aditya Mansion, Opp. New Kapra Muncipal Office, Kalanagar, ECIL Post, Hyd-62.

కేసీఆర్ ఫాం హౌస్‌కు జనం తాకిడి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎర్రవెల్లిలోని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫాంహౌస్‌కు గురువారం కూడా జనం భారీ సంఖ్యలో వచ్చారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నేతలు, మేధావులు, కళాకారులు, మహిళలు, యువకులు ఆయనను కలిసిన వారిలో ఉన్నారు. వారందరితో కేసీఆర్ ఓపిగ్గా మాట్లాడారు. పేరు పేరున పలకరించారు. కొందరు అభిమానులు ఆయనతో సెల్ఫీలు, ఫోటోలు దిగారు. ఒక అబిమాని తిరుమల తిరుపతి దేవస్థానం చిత్రపటాన్ని ఆయనకు బహుకరించారు.

జోడేఘాట్ అభివృద్ధిపై సీఎం దృష్టి

- డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పురోగతిపై నివేదిక కోరిన రేవంత్
- హుటాహుటిన జోడేఘాట్‌ను సందర్శించిన కలెక్టర్



నవతెలంగాణ-కెరమెరి

నూతన ప్రభుత్వం ఏర్పాటు కావడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివాసుల పోరుగడ్డ జోడేఘాట్ స్థితిగతులపై, గత ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పురోగతిపై తక్షణమే నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను కోరారు. సీఎస్ ఆదేశాల మేరకు హుటాహుటిన ఆసిఫాబాద్-కుమురంభీం కలెక్టర్ బోర్కుడె హేమంత్ సహదేవ్‌రావు గురువారం జోడేఘాట్‌ను సందర్శించారు. ముందుగా ఆదివాసుల ఆరాధ్య దైవం కుమురం భీం నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కలెక్టర్ గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పురోగతిపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు. గత ప్రభుత్వం 2021లో జోడేఘాట్ గ్రామానికి 32 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసింది. ప్రతి గృహానికి రూ.5లక్షలు కేటాయించగా వీటిలో ఐదు ఇండ్లు మాత్రమే పూర్తయినట్టు గుర్తించారు. 15 ఇండ్లు రూఫ్ లెవెల్ వరకు, మరో 5 బేస్‌మెంట్ లెవెల్ వరకు పనులు జరగ్గా, మిగతావి ప్రారంభానికి నోచుకోలేదు. ఇప్పటి వరకు కేవలం రూ.62లక్షల బిల్లులు మంజూరు కాగా, పనులు పూర్తయిన వాటికి మరో కోటి రూపాయలు మంజూరు కావాల్సి ఉంది. 15 ఇండ్లు రూఫ్ లెవల్ వరకు పూర్తయినా వాటి బిల్లులు రాలేదని కలెక్టర్ గుర్తించారు. సీఎస్ ఆదేశాల మేరకు జోడేఘాట్ సమస్యలను, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పురోగతి వివరాల సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు పంపించనున్నట్టు గ్రామస్తులతో తెలిపారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో మహేందర్, తహసీల్దార్ జమీర్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, గ్రామస్తులు పెందూర్ రాజేశ్వర్ ఉన్నారు.

ఏపీలో 897 గ్రూప్-2 పోస్టులకు నోటిఫికేషన్

- 21 నుంచి దరఖాస్తు

అమరావతి: రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్-2 పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపిపిఎస్‌సి) నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 897 పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్‌ను, సిలబస్‌ను ఏపిపిఎస్‌సి కార్యదర్శి జె ప్రదీప్‌కుమార్ కమిషన్ వెబ్‌సైట్‌లో గురువారం పొందుపరిచారు. వీటిల్లో 331 ఎగ్జిక్యూటివ్ పోస్టులు, 566 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఉన్నాయి. ఈ నెల 21 నుంచి జనవరి 10 అర్ధరాత్రి వరకు www.psc.ap.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని కార్యదర్శి తెలిపారు. ప్రాథమిక పరీక్ష ఫిబ్రవరి 25న నిర్వహిస్తామని వెల్లడించారు. జీఓ 5 ఆధారంగా ప్రాథమిక పరీక్ష (స్క్రీనింగ్ టెస్ట్) నుంచి ప్రధాన పరీక్షకు అభ్యర్థులను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ప్రధాన పరీక్ష నిర్వహణ తేదీలను తరువాత ప్రకటిస్తామన్నారు.

జనరల్ స్టడీస్ అండ్ మెంటల్ ఎబిలిటీ సబ్జెక్టులో 150 మార్కులకు ప్రాథమిక పరీక్ష ఆఫ్‌లైన్‌లో ఉంటుంది. ఆబ్జెక్టివ్ విధానంలో ఓఎంఆర్ విధానంలో 150 నిమిషాలపాటు ఈ పరీక్ష జరుగనుంది. ప్రతి తప్పుడు సమాధానానికి 1/3 వంతు నెగిటివ్ మార్కు ఉంటుంది. ప్రధాన పరీక్ష ఆబ్జెక్టివ్‌తో పాటు ప్రశ్నలకు సమాధానాలు రాసే విధానం కూడా ఉంటుంది. దీనిని ఓఎంఆర్ విధానంలో నిర్వహించాలా? కంప్యూటర్ ఆధారితంగా నిర్వహించాలా? అనేది కమిషన్ నిర్ణయిస్తుంది. పేపర్-1లో ఆంధ్రప్రదేశ్ సామాజిక చరిత్ర, భారత రాజ్యాంగం జనరల్ వ్యూ రెండు కలిపి 150 మార్కులకు పరీక్ష ఉంటుంది. దేశ, రాష్ట్ర ఎకనామీ సబ్జెక్టుతోపాటు సైన్స్ అండ్ టెక్నాలజీ సబ్జెక్టు కలిపి 150 మార్కులకు పేపర్-2 పరీక్ష జరగనుంది. ఈ పరీక్షల్లోనూ నెగిటివ్ మార్కులు ఉంటాయి. కటాఫ్ వివరాలను కమిషన్ వెల్లడించలేదు.

ఆరిఫ్ ఖాన్ బాటలోనే... పంజాబ్ గవర్నర్

చంఢీగఢ్ : కేరళ గవర్నర్ అరీఫ్ ఖాన్ వ్యవహరించినట్లుగానే పంజాబ్ గవర్నర్ భన్వరీలాల్ పురోహిత్ కూడా వ్యవహరించారు. బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. పంజాబ్ అసెంబ్లీ ఆమోదించిన మూడు బిల్లులను రాష్ట్రపతి పరిశీలన కోసం పంపినట్లు గవర్నర్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను గవర్నర్లు నిరవధికంగా నిలిపివేయడం సరికాదని ఇటీవల సుప్రీంకోర్టు నిలదీయడంతో.. కేరళ గవర్నర్ ఏడు బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిన సంగతి తెలిసిందే.

డెట్టాల్ హైజీన్ ఒలంపియాడ్ రెండవ ఎడిషన్..



నవతెలంగాణ : రెకిట్, ప్రపంచంలో ప్రముఖ వినియోగదారు ఆరోగ్యం మరియు హైజీన్ కంపెనీ, రెకిట్ ఫ్లాగ్ షిప్ కాంపైన్ డెట్టాల్ బనేగా స్వస్థ ఇండియా ద్వారా భారతదేశంలో అతి పెద్ద హైజీన్ ఒలంపియాడ్ యొక్క రెండవ ఎడిషన్ డెట్టాల్ హైజీన్ ఒలంపియాడ్ విజేతలను ప్రకటించింది. బాల్యంలో అనారోగ్యాన్ని నివారించడంలో పరిశుభ్రత వహించే బాధ్యత గురించి చైతన్యం పెంచే లక్ష్యంతో ఒలంపియాడ్ నిర్వహించబడింది. ముంబయిలో జరిగిన డెట్టాల్ బనేగా స్వస్థ ఇండియా సీజన్ 10లో తమ టీచర్స్ సహా 15 మంది ఒలంపియాడ్ విజేతలకు సన్మానం జరిగింది. డెట్టాల్ హైజీన్ ఒలంపియాడ్ 2.0 దేశంలోని 28 రాష్ట్రాలు మరియు 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 30 మిలియన్ కు పైగా పిల్లలను విజయవంతంగా చేరుకుంది, చేతులు కడుక్కునే పరిశుభ్రతలో అవసరమైన విజ్ఞానం మరియు ఉత్తమమైన పద్ధతులతో దేశంలో అత్యంత సుదూర ప్రాంతాల్లో పిల్లలకు సాధికారత కల్పించింది. 2500 గురుకులాలు మరియు ఇతర ఆధ్యాత్మిక విద్యా పాఠశాలల్లో కూడా విద్యార్థులు పాల్గొన్నారు

ఎంపీడీవో కార్యాలయంలో అగ్నిప్రమాదం

- కీలక ఫైళ్లు దగ్ధం
- ప్రమాదమా.. ప్రణాళికనా..?
- ప్రమాదంపై అనుమానాలు





నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి కార్యాలయంలో గురువారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కార్యాలయానికి సంబంధించిన కీలక ఫైళ్లు దగ్ధమైనట్టు ప్రత్యేక అధికారి నాగలక్ష్మి తెలియజేశారు. మూడు రోజులుగా తుఫాన్ ప్రభావంతో వర్షానికి తోడు పట్టణ వ్యాప్తంగా ముసురు నెలకొన్న నేపథ్యంలో ఎంపీడీవో కార్యాలయం జరిగిన అగ్నిప్రమాదంపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. పట్టణానికి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పాలకమండలి లేకపోవటంతో ప్రభుత్వ కార్యకలాపాలను, అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రత్యేక అధికారిని నియమించి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నుంచి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వంతో పాటు స్థానిక ఎమ్మెల్యే మార్పు చెందిన కొద్ది రోజుల్లోనే మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి కార్యాలయంలో అగ్ని ప్రమాదం జరిగి కీలక ఫైల్స్ దగ్ధమవడంతో సిబ్బంది తీరుపై పలు అనుమానాలు కలుగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాల్లో అవినీతి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఇప్పుడు జరిగిన అగ్నిప్రమాదంతో వాటికి మరింత బలం చేకూరింది. గతంలో బీసీ రుణాలతో పాటు ఆసరా పింఛన్లు, ఈజీఎస్ పనులలో కార్యాలయ సిబ్బంది చేతివాటం ప్రదర్శించారన్న విమర్శలు రావడంతో పాటు వరదల సమయంలో విపత్తు నిధుల ఖర్చుల వ్యవహారంలోనూ అనేకారోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఇంత పెద్ద అగ్ని ప్రమాదం కాకతాయకంగా జరిగిందా కావాలనే చేశారా అన్నదానిపై విచారణ చేయబడితే తప్పా, పూర్తి నిజనిజాలు బయటకు రావు. అగ్ని ప్రమాద ఘటన తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్లి ప్రమాద తీరుని పరిశీలించి ప్రత్యేక అధికారి నాగలక్ష్మితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదంపై పట్టణ సీఐ నాగరాజు రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనేక అవినీతి ఆరోపణలకు కేంద్ర బిందువైన మండల ప్రజా పరిషత్ కార్యాలయ అగ్ని ప్రమాదంపై పోలీసు సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు ప్రజలకు తెలియజేయాలని వివిధ రాజకీయ పార్టీల పెద్దలు కోరుతున్నారు.

మానవతా సంక్షోభాన్ని ఆపండి

- భద్రతా మండలిని కోరిన గుటెరస్
- యుఎన్ చార్టర్‌లనో ఆర్టికల్ 99ని ప్రయోగించిన ఐరాస చీఫ్



న్యూయార్క్: ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ తన పదవీకాలంలో మొదటిసారిగా యుఎన్ చార్టర్‌లోని ఆర్టికల్ 99ని ప్రయోగించారు. గాజాలో మానవతా సంక్షోభం మరింత తీవ్ర రూపం దాల్చకముందే దీనిని ఆపాలని భద్రతామండలిని ఆయన కోరారు. ఐరాస, ఇతర సహాయక బందాలు మానవతా సంక్షోభం తీవ్రత గురించి ఇప్పటికే హెచ్చరించాయి, నిజానికి పౌరులకు సురక్షితమైన ప్రదేశాలు లేవు , వైద్య సదుపాయాలు లేవు. ఆహార కొరత వెంటాడుతోంది. ఈ స్థితిలో గుటెరస్ ఆర్టికల్ 99ని ప్రయోగించారు. "అంతర్జాతీయ శాంతి నిర్వహణకు ముప్పు కలిగించే ఏ అంశాన్నైనా భద్రతా మండలి దష్టికి తీసుకురావడానికి ఈ ఆర్టికల్ వీలు కల్పిస్తుంది. గాజాలో పరిస్థితిని ఐరాస దష్టికి తీసుకురావడానికి గుటెరస్ భద్రతా మండలి అధ్యక్షుడు జోస్ జేవియర్ డి లా గాస్కా లోపెజ్ డొమింగ్యూజ్‌కు ఒక లేఖను పంపారు. వైమానిక దాడుల నుండి గాజాలో పౌరులకు ఎలాంటి రక్షణ లేదని, 19 లక్షల మందికి పైగా ప్రజలు ఇళ్లు వీడి వలసబాట పట్టారని, గాజాలో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ కుప్పకూలిపోతోందని ఆయన తెలిపారు . ఇజ్రాయెల్ రక్షణ దళాల నిరంతర బాంబు దాడులతో గాజా అతలాకుతలమవుతోంది. ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అంటువ్యాధి వ్యాధులు ప్రబలే అవకాశముంది. పరిస్థితి మరింత దిగజారకుండా చూడాలని అంతర్జాతీయ సమాజానికి గుటెరస్ అత్యవసర విజ్ఞప్తి చేశారు. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో, ఇజ్రాయెల్ ఆక్రమణ దళాలు రాత్రిపూట దాడులు ఉధృతం చేస్తూ, పాలస్తీనీయులను ఊచకోత కోస్తున్నాయి. గురువారం తెల్లవారుజామున జెనిన్, నాబ్లస్ నగరాల వెలుపల పెద్దయెత్తున దాడులకు దిగింది. రెండు మాసాలుగా ఇజ్రాయిల్ సాగిస్తున్న ఈ దాడుల్లో ఇంతవరకు మొత్తం 17,177 మంది పాలస్తీనీయులు చనిపోయారు.గడచిన 24 గంటల్లో ఈ దాడుల్లో 350 మంది చనిపోయారు.

మాస్కో చేరుకున్న ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ

మాస్కో: ద్వైపాక్షిక సంబంధాలు, ఇతర అంశాలపై చర్చించేందుకు ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ, ఆయన నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం గురువారం మాస్కోకు చేరుకుంది. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిస్థితితో బాటు అనేక కీలక అంశాలపై రైసీ, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చర్చించనున్నారని రష్యన్ అధ్యక్ష భవనం (క్రెమ్లిన్) తెలిపింది. క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ, చర్చలు ముగిసిన తర్వాత ఇద్దరు అధ్యక్షులు మీడియాకు ఎలాంటి ప్రకటన చేసే యోచనేదీ లేదని చెప్పారు. ఇరుపక్షాలు ద్వైపాక్షిక సహకారంతో పాటు రవాణా, ఇంధనం, రష్యా - ఇరాన్ మధ్య వాణిజ్య, ఆర్థిక రంగాలలో ఉమ్మడి ప్రాజెక్టులపై ఉభయులు చర్చిస్తారని పెస్కోవ్ తెలిపారు. పశ్చిమాసియాలో పరిస్థితి, ముఖ్యంగా ఇజ్రాయెల్- పాలస్తీనా మధ్య కొనసాగుతున్న వివాదం గాజాలో మానవ హక్కుల ఉల్లంఘన వంటి అంశాలపై ఇద్దరు నాయకులు చర్చించడానికి సిద్ధంగా ఉన్నారని ఇరాన్ వార్తా సంస్థ తస్నీమ్ పేర్కొంది పుతిన్ .సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నాయకులతో చర్చలు జరిపిన తర్వాత ఇప్పుడు రైసీతో సమావేశం అవుతున్నారు. పశ్చిమాసియాపై అమెరికన్ సామ్రాజ్యవాదం ఆధిపత్యాన్ని రష్యా, చైనా సవాల్ చేస్తున్న నేపథ్యంలో ఇరాన్ నేత మాస్కో పర్యటనకు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.





సమ్మెతో నిర్మానుష్యంగా మారిన జర్మనీలో ఒక రైల్వే స్టేషన్

జర్మనీలో స్థంభించిన రైల్వే సర్వీసులు

జర్మనీలో లోకోమోటివ్ డ్రైవర్స్ ఇచ్చిన పిలుపు మేరకు జరిగిన 24 గంటల సమ్మెతో రైళ్లు స్థంభించాయి. గురువారం 80 శాతం రైళ్లను రద్దు చేసినట్లు అధికారులు ప్రకటించారు. పని భారం తగ్గించాలని, నెలకు కనీసం 555 యూరోల జీతం పెంచాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

బెంగళూరులో వాటర్స్ కార్పొరేషన్ కొత్త సెంటర్ ఏర్పాటు

బెంగళూరు : సాఫ్ట్‌వేర్, అనలిటికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ గ్లోబల్ కంపెనీ వాటర్స్ కార్పొరేషన్ బెంగళూరులో కొత్త కేంద్రాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇక్కడ దాదాపు రూ.130 కోట్లు (16 మిలియన్ డాలర్ల) పెట్టుబడితో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జిసిసి)ని ఏర్పాటు చేశామని ఆ సంస్థ ప్రెసిడెంట్, సిఇఒ ఉదిత్ బత్ర వెల్లడించారు. వినూత్న కల్పనలు, గ్లోబల్ కస్టమర్ సక్సెస్‌లో భారత్ వేగంగా పెరుగుతుందన్నారు. కొత్త సెంటర్ ద్వారా సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, డిజిటైజేషన్, ఆపరేషనల్ ఎక్సలెన్సీ, ఉత్పత్తి, టెక్నాలజీలో రాణించడానికి నూతన పెట్టుబడులు దోహదం చేయనున్నాయన్నారు. కొత్త సెంటర్ ద్వారా కొత్తగా 300 ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు.

తుఫాన్ ప్రాంతాల్లో టికెఎం ప్రత్యేక సర్వీసులు



న్యూఢిల్లీ: తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో తమ వినియోగదారులకు ప్రత్యేక కస్టమర్ సేవల మద్దతును అందిస్తున్నట్లు టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) తెలిపింది. ఆంధ్రప్రదేశ్, చెన్నయ్‌లోని ప్రభావితమైన వినియోగదారుల కోసం ప్రత్యేక సహాయక చర్యలను ప్రారంభించినట్లు పేర్కొంది. అవసరమైన కస్టమర్‌లకు తక్షణ సహాయం అందించడానికి హెల్ప్‌లైన్ డెస్క్‌ను ఏర్పాటు చేయడంతో పాటుగా ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

వాహనాల వారంటీ గడువు పెంపు : టాటా మోటార్స్

మిగ్జామ్ తుఫాన్‌తో ప్రభావితమైన ప్రాంతాల్లోని తమ వినియోగదారుల వాహనాలకు మద్దతును అందించనున్నట్లు టాటా మోటార్స్ తెలిపింది. తమ వాహనాలపై డిసెంబర్ 1 నుంచి 15వ తేదిలోపు ముగియనున్న వారంటీని ఈ నెల 31 వరకు పొడగిస్తున్నట్లు పేర్కొంది. అదే విధంగా అన్ని సమయాల్లో రోడ్‌సైట్ ఎమర్జెన్సీ సర్వీసులను అందించడానికి హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశామని వెల్లడించింది.



పెరిగిన ప్లేట్ భోజనం ఖరీదు

- పండుగ వేళ కూరగాయలు ప్రియం

న్యూఢిల్లీ : పండుగ సీజన్‌లో కూరగాయల ధరలు పెరగడంతో నవంబర్‌లో ప్లేట్ భోజనం వ్యయం పెరిగిందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ పేర్కొంది. ఖరీఫ్ సీజన్‌లో అస్థిర వర్షపాత పరిస్థితుల మధ్య తక్కువ ఉత్పత్తి కారణంగా ఇంట్లో వండిన శాఖాహారం, మాంసాహార థాలీ (ప్లేట్)ల ధర భారీగా పెరిగిందని తెలిపింది. సెప్టెంబర్ ధరలతో పోల్చితే గడిచిన నవంబర్‌లో శాఖహార థాలీ ధర 10 శాతం పెరిగి రూ.30.3కి చేరగా, మాంసహార థాలీ ధర నెలవారీగా 5 శాతం పెరిగి రూ.61.2గా నమోదయ్యిందని వెల్లడించింది. ఏడాదికేడాదితో పోల్చితే శాఖహార ధరల్లో 9 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. ముఖ్యంగా ఉల్లిపాయలు, టొమాటో ధరలు వరుసగా 93 శాతం, 15 శాతం ఎగిశాయి. పప్పుల ధరలు కూడా ఏడాది ప్రాతిపదికన 21 శాతం పెరిగాయి. కాగా... ఏడాదికేడాదితో పోల్చితే మాంసహార థాలీ ధర పెరగలేదని క్రిసిల్ పేర్కొంది. వెజ్ థాలీలో రోటీ, కూరగాయలు, అన్నం, పప్పు, పెరుగు మరియు సలాడ్ ఉంటాయి. నాన్-వెజ్ థాలీలో వెజ్ థాలీకి సమానమైన ఉత్పత్తులతో పాటు పప్పు స్థానంలో బ్రాయిలర్ చికెన్‌ను పరిగణలోకి తీసుకుంటుంది.

భారతీయ భాషలను ప్రోత్సహిస్తోంది

ఎన్సీఈఆర్టీకి కేంద్రం కితాబు



న్యూఢిల్లీ : భారతీయ భాషల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు జాతీయ విద్యా పరిశోధన, శిక్షణా మండలి (ఎన్సీఈఆర్టీ) శాయశక్తులా కృషి చేస్తోందని కేంద్ర ప్రభుత్వం కితాబు ఇచ్చింది. రాజ్యసభలో సీపీఐ సభ్యులు పి.సంతోష్ కుమార్, ఎలమరన్ కరీం అడిగిన ప్రశ్నకు విద్యా శాఖ సహాయ మంత్రి అన్నపూర్ణా దేవి సమాధానమిస్తూ ఎన్సీఈఆర్టీపై ప్రశంసలు కురిపించారు. పాఠ్యపుస్తకాలలో 'ఇండియా'కు బదులుగా 'భారత్' అని వాడాలని మండలి ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ సిఫార్సు చేసిందా అని కమ్యూనిస్టు నేతలు ప్రశ్నించారు. ఒకవేళ అలాంటి సిఫార్సు చేసి ఉంటే ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి, ఆ నిర్ణయాల వెనుక హేతుబద్ధత ఏమిటి అనేది కూడా చెప్పాలని వారు ప్రశ్నించారు. దీనికి మంత్రి బదులిస్తూ రాజ్యాంగం 'ఇండియా', 'భారత్' అనే రెండింటినీ దేశ అధికారిక పేర్లుగా గుర్తించిందని తెలిపారు. ఆ రెండు పేర్లనూ తరచూ మార్చి చెప్పుకోవచ్చునని అన్నారు. 'రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తిని ఎన్సీఈఆర్టీ గౌరవించింది. ఈ రెండు పేర్ల మధ్య తేడా చూపలేదు. మనం వలసవాదుల కాలం నాటి ఆలోచనల నుండి బయటపడుతున్నాం. భారతీయ భాషలలో పదాలను ఉపయోగించడాన్ని ప్రోత్సహిస్తున్నాం. విద్యా శాఖ పర్యవేక్షణలో పనిచేస్తున్న స్వతంత్ర సంస్థ ఎన్సీఈఆర్టీ పాఠ్యాంశాలను, పాఠ్య పుస్తకాలను రూపొందిస్తోంది. భారతీయ భాషల వినియోగాన్ని పెంచేందుకు అది మరింత కృషి చేస్తుంది' అని వివరించారు. కాగా పాఠ్య పుస్తకాలలో 'ఇండియా'కు బదులు 'భారత్' అనే పదాన్ని ఉపయోగించాలని ఎన్సీఈఆర్టీకి చెందిన ఏడుగురు సభ్యుల కమిటీ అక్టోబరులో సిఫార్సు చేసిన విషయం తెలిసిందే.

అమెరికాలో మరోసారి కాల్పులు

వాషింగ్టన్: అమెరికాలో తుపాకీ సంస్కృతి కొనసాగుతూనే ఉంది. తాజాగా లాస్ వేగాస్‌లో ఒక విశ్వ విద్యాలయంలో గుర్తు తెలియని వ్యక్తి కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు మరణించగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. కాల్పుల నుంచి తమ ప్రాణాలు కాపాడుకునేందుకు విద్యార్థులు పరుగులు తీసి సమీప గదుల్లో దాక్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వేగంగా ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. విద్యార్థులను సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు పోలీసులు చర్యలు తీసుకున్నారు. అయితే కేవలం యూనివర్సిటీలో మాత్రమే కాకుండా నగరంలో మరో చోట కూడా కాల్పులు జరిగినట్లు సమాచారం. దీంతో విశ్వవిద్యాలయంతో పాటు సమీపంలోని అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కూడా తాత్కాలికంగా మూసి వేశారు.

నూతన సంవత్సర కార్యక్రమాలకు సిద్ధంగా దుబాయ్

నవతెలంగాణ-హైదరాబాద్ : నూతన సంవత్సరానికి కౌంట్‌డౌన్ ప్రారంభమవుతున్నందున, నివాసితులు మరియు సందర్శకులను అనేక అద్భుతమైన ఈవెంట్‌లతో ఆకర్షించడానికి దుబాయ్ సిద్ధంగా ఉంది, ఇది 2024లో అడుగుపెట్టడానికి నిజంగా చిరస్మరణీయమైన మార్గాన్ని నిర్ధారిస్తుంది. ఉత్కంఠభరితమైన బాణాసంచా ప్రదర్శనల నుండి ప్రత్యేకమైన పార్టీల వరకు, నగరాన్ని ప్రకాశవంతం చేసే మరియు కొత్త అధ్యాయానికి నాంది పలికే కార్యక్రమాలను చూస్తే బుర్జ్ ఖలీఫా బాణసంచా మహోత్సవం: నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు , రాత్రిపూట మంత్రముగ్ధులను చేసే బాణసంచా ప్రదర్శన కోసం డిసెంబర్ 31న ఐకానిక్ బుర్జ్ ఖలీఫాను సందర్శించండి. బుర్జ్ ఖలీఫాలో ఈ సంవత్సరం నూతన సంవత్సర పండుగ బాణాసంచా ప్రదర్శన అతిపెద్దది మరియు గొప్పది. ఈ ప్రదర్శన UAE యొక్క నూతన సంవత్సర వేడుకల వార్షిక హైలైట్.